RNI NO. TELTEL/2022/83470

manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 2. సంచిక :222 | ఆదివారం 05 మే 2024 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



2 లో

## బిఆర్ఎస్ ముమ్మాటికీ కుటుంబ పార్టీ



2 లో

## నేడు నీట్ ప్రవేశ పరీక్ష



2 లో

## బతికుండగానే పూడ్చిపెట్టారు..

కాళ్లు, చేతులు కదలడం చూసి శిశువును కాపాడిన ట్యాంకర్ డ్రైవర్

హనుమకొండ జిల్లా ఊరుగొండ వద్ద ఘటన

ముక్కుపచ్చలారని పసిగుడ్డు. తల్లి పొత్తిళ్లలో ఉండాల్సిన శిశువును కర్కశంగా మట్టిలో కలిపేద్దామనుకున్నారు.. ప్రాణాలతో గుంతలో వేసి మట్టితో పూడ్చేశారు.

## ఎన్నికల వేళ భారీగా నగదు, నగలు పట్టివేత

2 లో

సింహభాగం హైదరాబాద్‌లోనే గుర్తింపు

జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



# కేసీఆర్ ముక్కు నేలకు రాస్తావా ?

2 లో

రుణమాఫీ చేసి తీరుతాం..హరీష్ రెడీగా ఉండు

రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు

ఇది నిజం కాదని బిజెపి నేతలు చెప్పడం లేదు

ఆర్ఎస్ఎస్ విధానాలు అమలు చేసే యత్నం

కరెంట్ కోతలపై కెసిఆర్ విమర్శలు అర్థరహితం

7లక్షలకోట్లు అప్పు చేసి పెట్టిన ఘనుడు కెసిఆర్

భద్రాద్రి కొత్తగూడెం సభలో సిఎం రేవంత్ వెల్లడి

## హరీశ్ రాజీనామాతో రెడీగా ఉండు..

బీఆర్ఎస్ పాలనలో 2014లో రుణమాఫీ చేస్తామని చెప్పి ఏడేళ్లయినా ఇవ్వలే. తునకలుగా ఇస్తే ఆ పైసలు మిత్తికి కూడా చాలలేదు. నేను అలా సోయి లేనోడిని కాదు. కురుమూర్తి స్వామి సాక్షిగా చెప్తున్నా.. ఆగస్టు 15 నాటికి రైతుల రుణమాఫీ చేస్తా. హరీశ్.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా లేఖ జేబులో పెట్టుకుని సిద్ధంగా ఉండు. రైతులకు బాకీల నుంచి, బ్యాంకుల నుంచి స్వాతంత్ర్యం ఇప్పిస్తా.. సిద్దిపేటకు నీ నుంచి విముక్తి కల్పిస్తా.



2 లో

## రాష్ట్రంలో నిశ్శబ్ధ విప్లవం మొదలయ్యింది

కాంగ్రెస్ పాలనలో మార్పు కనిపిస్తోంది

మోటర్లు కాలుతున్నాయ్..కరెంట్ రావడం లేదు

వడ్లు కొనే దిక్కు లేదు.. ఉన్న పథకాల్లో కోతలు

ఐదు గ్యారెంటీల పేరుతో అబద్దాలు ప్రచారం

మళ్లీ బిఆర్ఎస్‌కు అనుకూలంగా పరిస్థితులు

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీల కన్నా ఎక్కువ సీట్లు

మీట్ దప్రెస్ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత హరీష్ రావు

బాండ్ పేపర్ బౌన్స్ చేసిన కాంగ్రెస్‌కు శిక్ష వేయాలని ప్రజలు నిర్ణయించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రామిసరీ నోట్లు.. ఇప్పుడు ప్రతి ఊరి దేవుడిపై ఓట్లు. బాండ్ పేపర్ రాసిచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారు.

# పిచ్చోడి చేతిలో రాయిలా ప్రభుత్వ పనితీరు



రేవంత్‌వి చిల్లర మాటలు..ఉద్దెర పనులు

మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు

**రాజన్న సిరిసిల్ల,మనసాక్షి:**తెలంగాణ ప్రభుత్వ పనితీరు పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నాలుగున్నర నెలల కాలంలో చిల్లర మాటలు.. ఉద్దెర పనులు ఇది తప్ప చేసిందేమీ లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. నిన్న సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్లకు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చినప్పుడు నేను ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ఆశించింది.. ప్రభుత్వం నుంచి ఏందంటే.. నాలుగు మంచి మాటలు, చేసిన తప్పుని సరిదిద్దుకునే విధంగా మాట్లాడుతారని ఆశించాను. కానీ ఈ సీఎం వైఖరి గత నాలుగున్నర నెలలుగా చిల్లర మాటలు.. ఉద్దెర పనులు ఇది తప్ప చేసిందేమీ లేదు. ఒక పిచ్చోడి చేతిలో రాయి పెట్టినట్లు అనిపిస్తుంది. కేసీఆర్‌కు ఉల్టా పని చేసే విధంగా రేవంత్ ప్రవర్తిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలను తీసేస్తాం అంటున్నాడు రేవంత్ రెడ్డి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కొత్తగా 23 జిల్లాలను ఏర్పాటు చేశారు. కొన్ని జిల్లాలకు మహానుభావుల పేర్లు పెట్టాం. అదే విధంగా మొదట కొన్ని జిల్లాలు ఏర్పాటు చేసిన తర్వాత స్థానిక ప్రజలు, స్థానిక నాయకులు పోరాటం చేసి సాధించుకున్న జిల్లాలు ఉన్నాయి. అందులో రాజన్న సిరిసిల్ల ఒకటి. ఆనాడు రాజన్న సిరిసిల్ల జిల్లా కోసం ప్రభుత్వంపై పోరాటం చేసి సాధించుకున్నాం అని కేటీఆర్ తెలిపారు. అధికార వికేంద్రీకరణ జరిగిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వరకు అందాయి. ప్రజలకు లాభం జరిగింది. కానీ కేసీఆర్‌కు ఉల్టా చేస్తున్నారు రేవంత్ రెడ్డి. 3 వేల కోట్ల ఆర్డర్ల చీరలు ఇచ్చి చేనేతల బతుకు నిలబెట్టారు. చేనేతలకు కేసీఆర్ గౌరవాన్ని కల్పించారు. రేవంత్ వచ్చిన తర్వాత రంజాన్ తోఫా, బతుకమ్మ చీర, క్రిస్మస్ కానుక కట్ అయ్యాయి. కేసీఆర్ 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహాన్ని పెడితే దానికి రేవంత్ దండ వేయలేదు. నివాళులర్పించకుండా చేశారు.. అంబేద్కర్‌ను చెరలో పెట్టినట్టు రేవంత్ రెడ్డి అగౌరవపరిచాడు. నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. కేసీఆర్ నాయకత్వంలో ఏర్పాటైన కొత్త జిల్లాలను కచ్చితంగా కొనసాగించాలి. కొనసాగించకపోతే ప్రజా ఉద్యమం తప్పదు. బీఆర్ఎస్ పార్టీనే నాయతక్వం వహిస్తుందని హెచ్చరిస్తున్నాం అని కేటీఆర్ తెలిపారు. పార్లమెంట్‌కు ఒక జిల్లా ఉండాలని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. మరి 33 జిల్లాల్లో ఏ జిల్లాలు కొనసాగిస్తారు.. ఏ జిల్లాలు తొలగిస్తారో స్పష్టం చేయాలి.

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కరీనంరగ్, రాజన్న సిరిసిల్ల

జిల్లా ఉన్నాయి. ఈ రెండింటిలో ఏది ఉంచుతారో చెప్పాలి. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో జగిత్యాల, నిజామాబాద్ ఉన్నాయి. ఈ విషయంలో కూడా స్పష్టత ఇవ్వాలి. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలు ఉన్నాయి. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలు ఉన్నాయి. వీటిలో ఏ రెండు జిల్లాలు ఎత్తేస్తారో చెప్పాలి.



## ఎక్కడి ధాన్యం అక్కడే...?

2 లో

తుకం ప్రారంభం కాలేదు, ఆందోళన చెందుతున్న రైతులు, కేంద్రం వద్ద కనిపించని ఐకెపి సిబ్బంది,

## బీజేపీ, బిఆర్ఎస్‌లకు బుద్ది చెప్పాలి

సమిష్టిగా పనిచేస్తే గెలుపు మనదే...

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో కాంగ్రెస్ కు పూర్వవైభవం తీసుకురావాలి....రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ



2 లో



## సివిల్ తగాదాల రాజీలలో ఆ పోలీస్ బిజీ బిజీ..?

అక్రమ ఇసుక రవాణా..?

2 లో

## మొదటి పేజి తరువాయి

### బతికుండగానే పూడ్చిపెట్టారు..

దామెర (హనుమకొండ):ముక్కుపచ్చలారని పసిగుడ్డు. తల్లి పొత్తిళ్లలో ఉండాల్సిన శిశువును కర్కశంగా మట్టిలో కలిపేద్దామనుకున్నారు.. ప్రాణాలతో గుంతలో వేసి మట్టితో పూడ్చేశారు. ఆ ఆడ శిశువు కాలు కదులుతున్న ఆనవాళ్లు ఓ ట్యాంకర్ డ్రైవర్ డ్రైవర్ చూడడంతో పునర్జన్మ ఎత్తి మృత్యుంజయురాలయ్యింది. ఈ హృదయవిదారక ఘటన హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండ వద్ద జాతీయరహదారి పక్కన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జాతీయ రహదారి విస్తరణ పనులకు ట్యాంకర్ డ్రైవర్ రాందినయ్ జాతీయరహదారి పక్కనే ఉన్న నీటి తొట్టి నుంచి శనివారం నీటిని తీసుకువెళ్తున్నాడు. ఈ క్రమంలో నీటితో ట్యాంకర్‌ను నింపుతున్న క్రమంలో రహదారి పక్కనే మట్టిలో ఓ శిశువు కాళ్లు, చేతులు కదులుతూ కనిపించింది. మట్టిని తొలగించి చూడగా ఓ ఆడశిశువు బొడ్డుకు తాడుతో ఉండడంతో ఓ తువ్వాలును పరిచి, అందులో పాపను పడుకోబెట్టాడు. కేకలు వేయడంతో అక్కడే పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలు శిశువుపై మట్టిని తొలగించే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న దామెర ఎస్సై కొంక అశోక్ హెూంగార్డు కుమారస్వామితో కలిసి పోలీసు వాహనంలో దామెర క్రాస్ రోడ్డులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం 108 వాహనంలో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. శిశువు ఆరోగ్యం నిలకడగా ఉందని ఎంజీఎం వైద్యులు తెలిపారు. ఆడ శిశువు కావడంతో తల్లిదండ్రులే ఇంత దారుణానికి పాల్పడి ఉంటారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### నేడు నీట్ ప్రవేశ పరీక్ష

**నిముషం ఆలస్యం అయినా నో ఎంట్రీ**

**హైదరాబాద్:** దేశవ్యాప్తంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 5న నీట్ యూజీ–2024 ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఆదివారం మే 5న మధ్యాహ్నం 2 గంటల నుంచి 5.20 గంటల మధ్య జరుగుతుంది. ఇప్పటికే అడ్మిట్ కార్డులను విడుదల చేసిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పరీక్ష నిర్వహణకు అన్ని సన్నాహాలు పూర్తి చేసింది. ఈ పరీక్షకు 23,81,833 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇంగ్లీష్, హిందీ, తెలుగు కాకుండా, ఈ పరీక్ష మొత్తం 13 భాషలలో పెన్,పేపర్ విధానంలో నిర్వహించబడుతుంది. ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రతి ఏడాది ఈ పరీక్ష నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అభ్యర్థులు పరీక్ష మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. నిబంధనలకు, షరతులకు పరీక్ష నిర్వహణ కు సంబంధించిన నీట్ ఉమ్మడి వరంగల్ జిల్లా సిటీ కోఆర్డినేటర్ మంజుల దేవి వివరాలను వెల్లడించారు. నిమిషం ఆలస్యమైన నో ఎంట్రీ అన్నారు. పరీక్షకు 5205 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో 9 పరీక్ష కేంద్రాలున్నాయన్నారు. ఉదయం 11:30 నుంచే పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా ఒక ఐడెంటిటీ ప్రూఫ్ వెంట తీసుకురావలసి ఉంటుందన్నారు.

### బిఆర్ఎస్ ముమ్మాటికీ కుటుంబ పార్టీ

**సంగారెడ్డి:** కేవలం కుటుంబ సభ్యుల బాగు కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని.. దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజలను కుటుంబ సభ్యులుగా చూసుకునేది బీజేపీ మాత్రమే అని మాజీ గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్ అన్నారు. శనివారం సంగారెడ్డిలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేధావుల సదస్సుకు తమిళ సై హాజరై ప్రసంగించారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశానికి చేసింది ఏమీ లేదన్నారు. అస్సలు ఆయనకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. 70 సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో ఉన్నా అభివృద్ధి శూన్యమని విమర్శించారు. అభివృద్ధి కేవలం మోదీతోనే సాధ్యమని.. అందుకే దేశ ప్రజలు మోదీని కోరుకుంటున్నారని చెప్పారు. ఎన్నికల్లో పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే అని... బీఆర్ఎస్‌తో అస్సలు కాదన్నారు. ఏ పార్టీకి ఓటు వేసిన గెలిచేది మాత్రం మోదీనే అని తమిళ సై ధీమా వ్యక్తం చేశారు. 'చాలా మంది మీరు గవర్నర్ పదవికి ఎందుకు వదిలేశారు అడిగిన వారికి ఒక్కటే చెపుతున్న ... ప్రజలతో ఉండటానికి ప్రజల కోసం పని చేయడానికి, ప్రత్యక్షంగా ప్రజలతో ఉండాలని అంతేకాక తెలంగాణ ప్రజలు అందరి నన్ను సోదరిగా స్వీకరించారు. ఆ ప్రేమ కోసం గవర్నర్ పదవిని కూడా వదిలేశా' అని తమిళ సై సౌందర్ రాజన్ వివరించారు.

### ఎన్నికల వేళ భారీగా నగదు, నగలు పట్టివేత

**హైదరాబాద్:** తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఇప్పటి వరకు పెద్ద ఎత్తున నగదు పట్టుబడుతూనే ఉంది. అయితే కేవలం హైదరాబాద్ పరిధిలోనే భారీ మొత్తంలో డబ్బులు పట్టబడినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ పార్టీల నేతలు ఇప్పటికే ప్రచారం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులు ఇతర రవాణా మార్గాల ద్వారా సరఫరా చేస్తున్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టారు జిల్లాలో వివిధ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు. ప్రత్యేక బృందాలుగా విడిపోయి అన్ని జిల్లాల్లో విస్తృతంగా తనిఖీ చేపట్టారు. ఇప్పటి వరకు రూ.21 కోట్ల 85 లక్షల 37 వేల 377 నగదుతో పాటు 16 కోట్ల 70 లక్షల 35 వేల 260 రూపాయల విలువ గల ఇతర వస్తువులు, 26,576.325 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకుని సీజ్ చేశారని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. ఎన్నికల కోడ్?ను ఉల్లంఘించినందుకు 276 మందిపై కేసులు నమోదు చేసి 274 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువులపై 582 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించారని తెలిపారు. 376 మందిపై ఎఫ్ఐఆర్?లు నమోదు చేసినట్టు వెల్లడించారు. ఎంసిసి ఉల్లంఘనలపై 38 ఫిర్యాదులు రాగా, అన్నింటిపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు ఎన్నికల అధికారి.కేవలం గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.14 లక్షల 582 నగదు, 3,55,584/–రూపాయల విలువైన వస్తువులను పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. ఎక్సైజ్ శాఖ ద్వారా 59.76 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకుని, 6 కేసులు నమోదు చేసి 7 మందిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. నగదు ఇతర వస్తువులపై 10 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించామని, 7 ఎఫ్ఐఆర్?లు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటివరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా రూ. 5,75,58,955/–, పోలీస్, ఐటి శాఖ ద్వారా రూ.15,79,84,182/–, ఎస్ఎస్?టి బృందాల ద్వారా రూ.29,94,240/– నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

# కేసీఆర్ ముక్కు నేలకు రాస్తావా?



**కొత్తగూడెం**: రిజర్వేసన్ల రద్దు చేస్తారని తాము చెబుతుంటే తెలంగాణ బిజెపి నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండాలో రాజ్యాంగం రద్దు, రిజర్వేషన్ల రద్దు ప్రధానాంశంగా ఉందన్నారు. ఈ రెండు వద్దనుకుంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగూడెం జనజాతర సభలో రేవంత్ మాట్లాడుతూ.. ఆగస్ట్ 15 నాటికి రైతుల రెండు లక్షల రుణమాఫీ చేసి, చూపుతామని, హరీష్ రావు రాజీనామాకు సిద్దంగా ఉండాలని మరోమారు సవాల్ చేశారు. అలాగే కెసిఆర్ కరెంట్ కోతలపై చేస్తున్న విషప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్రంలోని ఏ సంకీర్ణంలో చేరతారో కేసీఆర్ చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్.. భాజపాలో చేరతారని మేం మొదటి నుంచి చెబుతున్నాం. కేంద్రంలో భాజపా చేసిన అన్ని చట్టాలకు భారాస మద్దతిచ్చింది. కాంగ్రెస్‌ను అడ్డుకునేందు కు ఆ రెండు పార్టీలు కలిసి కుట్రలు చేస్తున్నాయి. గుజరాత్‌ను ఓడిద్దాం.. తెలంగాణను గెలిపించుకుందాం రండి. రైతు భరోసా ఆగిపోయిందని కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ నెల 9 లోగా ఒక్క రైతుకైనా బకాయి ఉంటే క్షమాపణ చెబుతా. పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ అమలు చేసి హరీశ్‌రావు నోరు మూయిస్తాం అన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు. కేసీఆర్ వైఖరిని ఖమ్మం జిల్లా ప్రజలు ముందే పసిగట్టారు. అందుకే 2014, 2019, 2023లో భారాసను దూరం పెట్టారు. ఇక్కడి ప్రజలు చైతన్యవంతులు.. ముందుచూపు ఎక్కువ. పదేళ్ల పాటు తెలంగాణకు ద్రోహం చేసింది భాజపానే. ఈ పదేళ్లలో రాష్ట్రానికి ఒక్కటైనా ఇచ్చారా? రాజ్యాంగాన్ని మారుస్తామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శే చెప్పారు. రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకునేందకు కాంగ్రెస్‌ను గెలిపించాల న్నారు. తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిన కాషాయ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం. రూ.7 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని కేసీఆర్ మాకు అప్పగించారు. భట్టి విక్రమార్క గట్టి వ్యక్తి కాబట్టి నిధులు సర్దుతున్నారు. అన్ని వర్గాల ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. పదేళు ్లగా మోడీ తెలంగాణకు చేసిందేమీ లేదని..రేపు మరేదో చేస్తారన్న ఆశా లేదని ప్రధాని మోదీపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లను రద్దచేయడమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తోందని అన్నారు. అందుకే కులగణన, జనాభా లెక్కల సేకరణ గత పదేళ్లుగా చేపట్టలేదని రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండా మేరకు ముందుకు సాగుతోందని సిఎం విమర్శలు చేశారు. కిషన్ రెడ్డి మంత్రిగా ఉండి తెలంగాణకు ఏం తెచ్చారని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు, వరంగల్ రైల్వే కోచ్ ఏం చేశారని నిలదీశారు. పదేళ్లు ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి రావాలని 400 సీట్లు కావాలని అడుగుతున్నారని చెప్పారు. ఆ 400 సీట్లు రాజ్యాంగాన్ని మార్చడం కోసమే అడుగుతున్నారని ఆరోపించారు. గాంధీ కుటుంబానికి పదవులపై వ్యామోహం లేదని చెప్పారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే కానీ రిజర్వేషన్లు రద్దు కావని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెంచడమే కాకుండా బలహీనవర్గాల కులగణన కాంగ్రెస్ చేస్తుందని చెప్పారు. రిజర్వేషన్లే ప్రధాన అంశంగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సింగరేణినీ కాపడుతాం.. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళనివ్వం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మూసివేసిన, కాలం చెల్లిన ధర్మల్ పవర్ స్టేషన్‌లను అందుబాటు లోకి తీసుకుని వస్తామన్నారు. ఫాం హౌస్ కి వెళ్లి వచ్చిన కేసీఆర్ పదేళ్లు మొద్దు నిద్ర పోయారన్నారు. సింగరేణి నీ కాపడుతాం.. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళనివ్వం రెప్పపాటు కూడా కరెంట్ పోకుండా ఇస్తున్నామన్నారు. కొత్తగూడెం స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ తెరిపిస్తామన్నారు. రిజర్వేషన్ తొలగించడానికి బీజేపీ చేసిన ప్రయత్నం గురించే సీఎం రేవంత్ చెప్పారన్నారు. రేవంత్ రెడ్డి పై తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కేసుల పేరుతో ఆఫ్టాల్ మీరు ఢిల్లీకి పిలిపిస్తే మేము భయపడతామా? అన్నారు. తప్పుడు ఆరోపణలు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు.కార్యక్రమంలో , మంత్రులు తుమ్మల, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఎంపి అభ్యర్థులు రఘురామిరెడ్డి, నాయక్‌లు కూడా పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నిశ్శబ్ధ విప్లవం మొదలయ్యింది

**హైదరాబాద్:** కాంగ్రెస్ చెప్పినట్టు రాష్ట్రంలో మార్పు మొదలైందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ వచ్చాక మళ్లీ తాగునీటి కొరత వచ్చిందని, ప్రజలకు నీళ్ల కష్టాలు మొదలయ్యాయని, విద్యుత్ సరఫరాలో మార్పు మొదలైందన్నారు. కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని, కాంగ్రెస్ 15 గంటల విద్యుత్ కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..బీజేపీ, కాంగ్రెస్ ఇచ్చే అబద్ధపు హామీలతో ప్రజల గుండెలు మండుతున్నాయన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో బీఆర్ఎస్‌కు అపూర్వ ప్రజాధరణ వస్తున్నది. మహిళలు, రైతులు, యువత కేసీఆర్‌కు స్వాగతం పలుకు తున్నారు. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం వస్తుంది. కాంగ్రెస్ బీజేపీ కంటే బీఆర్ఎస్‌కు ఎక్కువ సీట్లు వస్తాయన్నారు. కేసీఆర్ పాలనలో ఉన్నప్పుడు ఒక్క మోటర్ కూడా కాలలేదన్నారు. కాంగ్రెస్ వచ్చాక మోటర్లు కాలిపోతున్నాయని చెప్పారు. 'ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు తగ్గిపోయాయి. ప్రతిపక్షాలతో జైళ్లను నింపడంలో మార్పు మొదలైంది. కొత్త పథకాలు రాలేదు, ఉన్న పథకాల్లో కోతలు వచ్చాయి. ఆరు గ్యారంటీల్లో ఒక్కటైనా అమలయ్యిందా?. ఐదు గ్యారంటీలు అమలు చేశామని అబద్దాలు చెప్తున్నారు. మొదటి గ్యారంటీ మహాలక్ష్మి అమలు చేశారా? రెండో గ్యారంటీ రైతులకు రుణమాఫీ, బోనస్ ఇచ్చారా?, మూడో గ్యారంటీ ఇంటి స్థలం ఎవరికైనా ఇచ్చారా? నాలుగో గ్యారంటీ నిరుద్యోగ భృతి ఇవ్వలేదు? ఐదో గ్యారంటీ చేయూత ఫెయిల్. గృహజ్యోతి కూడా పాక్షికంగానే అమలుచేశారు. 90 లక్షల మంది ఉంటే 30 లక్షల మందికి గృహజ్యోతి ఇచ్చారు. రైతులకు మోసం, మహిళలకు మోసం, పేదలకు మోసం. కాంగ్రెస్ మోసం చేయని మనిషి లేదు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా కాంగ్రెస్ నిలబెట్టుకోలేదు. అన్నవస్త్రాల కోసం పోతే ఉన్న వస్త్రాలు పోయినట్టయ్యింది. బాండ్ పేపర్ బౌన్స్ చేసిన కాంగ్రెస్‌కు శిక్ష వేయాలని ప్రజలు నిర్ణయించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రామిసరీ నోట్లు.. ఇప్పుడు ప్రతి ఊరి దేవుడిపై ఓట్లు. బాండ్ పేపర్ రాసిచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారు. రైతుబంధు రాలేదంటే చెప్పుతో కొడతామని ఓ మంత్రి అన్నడు. మంత్రి తుమ్మలకే రైతుబంధు రాలేదన్నారు.

రాష్ట్రం పరువు తీసేలా సీఎం రేవంత్ భాష, వ్యవహార శైలి. రేవంత్ భాషను తెలంగాణ ప్రజలు అంగీకరించడం లేదు. తెలంగాణ సాధించిన కేసీఆర్ పట్ల రేవంత్ భాషను ప్రజలు ఆమోదించడం లేదు. యువతకు, భవిష్యత్ తరానికి రేవంత్ ఏం సందేశం ఇస్తున్నారు?. కేసీఆర్ చేసినవాటికి వ్యతిరేకంగా చేయడమే రేవంత్ ఉద్దేశం. కొత్త జిల్లాలను తీసేస్తామని రేంత్ అంటున్నరు. కొత్త జిల్లాల వల్ల పరిపాలన ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. రోజూ ప్రజలను కలుస్తానని చెప్పిన సీఎం.. మొదటి రోజు తప్ప మళ్లి కనిపించలేదు. 3.50 లక్షల దరఖాస్తులు వస్తే ఎన్ని పరిష్కరించారో చెప్పలేదన్నారు. ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలపై కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతున్నది. పార్టీలు మారినవారిని రాళ్లతో కొట్టాలన్న రేవంత్ ఇప్పుడు చేస్తున్నదేంటి?. పార్టీ మారితే వెంటనే అనర్హత వేటు వేయాలని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పారు. కానీ, బీఆర్ఎస్ నుంచి చేర్చుకున్న ఎమ్మెల్యేలున్న వేదికపైనే మేనిఫెస్టో ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయి. తెలంగాణలోని ఏడు మండలాలను, సీలేరు ప్రాజెక్టుని కేంద్రం ఏపీలో కలిపింది. బీజేపీ ప్రభుత్వం బిల్లు పెడితే కాంగ్రెస్ మద్దతిచ్చింది. దానిని బీఆర్ఎస్ వ్యతిరేకించింది. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని కుట్ర చేస్తున్నారు. పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలుంటేనే ఉమ్మడి రాజధాని కుట్రను అడ్డుకుంటారు. వడ్లు కొనడం చేతగాని బీజేపీ తెలంగాణలో ఓట్లు ఎలా అడుగుతుంది?. నూకలు బుక్కమన్న ఆ పార్టీకి తెలంగాణ రైతులు ఎందుకు ఓటు వేయాలి. బీజేపీ తెలంగాణకు ఏమిచ్చిందని ఓట్లు అడుగుతున్నది. బీజేపీ పాలనలో అదానీ ప్రపంచ కుబేరుడయ్యాడు. కేసీఆర్ కంటే ధార్మికుడు, భక్తుడు బీజేపీలో ఎవరూ లేరు. గతంలో దేవాలయాల నిధులు ఇతర అవసరాలకు వాడేవారు. కానీ, దేవాలయాలకు ప్రభుత్వ నిధులు ఇచ్చింది కేసీఆర్ మాత్రమేనని అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని ముఖ్యమంత్రి చెప్పవచ్చా. ఇప్పటికే రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది. నిర్మాణరంగంపై ఆధారపడిన లక్షల మంది రోడ్డునపడ్డారు.

రేవంత్ బీజేపీలో చేరుతారని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. పార్టీ మార్పు విషయమై బీజేపీ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఎందుకు ఖండించడం లేదు. మోదీ ఆశీర్వాదం కావాలని రేవంత్ రెడ్డి కోరుతున్నారు. 8 సీట్లలో బీజేపీ గెలుపునకు రేవంత్ సహకరిస్తున్నారు. ముస్లింలు, క్రైస్తవులు కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలి. బీజేపీతో కలిస్తే జోడీ.. లేకుంటే ఈడీ. అక్రమ కేసులో ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారు.÷ఎస్లిం మైనార్టీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ. మైనార్టీలకు అండగా ఉంటుంది. కేంద్రంలో ఈసారి వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే. ఎక్కువమంది బీఆర్ఎస్ ఎంపీలుంటేనే తెలంగాణ కోసం కొట్లాడతారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరినవాళ్లను ప్రజలు అసహ్యించుకుంటున్నారు. తాము అత్యధిక సీట్లు గెలుస్తున్నాం.. మాకు ఆ విశ్వాసం ఉంది. మాదిగలకు ఎంపీ టికెట్ ఇవ్వకుండా కాంగ్రెస్ అన్యాయం చేసింది. ఎస్సీ వర్గీకరణపై బీజేపీ మేనిఫెస్టోలో మాట కూడా లేదు' అని హరీశ్ రావు అన్నారు.

### ఎక్కడి ధాన్యం అక్కడే ...?

**కంగ్టి, మే 04, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్,గణపూర్,పీఎం దామరగిద్ద,బాన్సువాడ, జంమ్గి కే,జంమ్గి బి,ముర్కుంజల్, గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గత నెలలో ప్రారంభించినప్పటికీ, శనివారం వరకు రైతులు పండించిన పంటను తోకము నిర్వహించకపోవడం, ఐకెపి అధికారుల నిర్లక్ష్యం వల్లేనని, రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతులు పండించిన వరి ధాన్యం తూకానికి సిద్ధంగా ఉన్నప్పటికీ తూకం చేయకపోవడంతో రైతులు మండుటెండల్లో తమ ధాన్యము కుప్పల వద్దనే పడిగాపులు కాయవలసి వస్తుందని అన్నారు.స్వయాన పాత్రికేయ మిత్రులు ఆయా గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను సందర్శించగా కొనుగోలు కేంద్రాలలో ఐకెపి అధికారులు,ఐకెపి సిబ్బంది, కనిపించకుండా పోయారన్నారు. రైతన్నలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ ప్రభుత్వ ఆదేశాలను పరిగణలో తీసుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతన్నలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి వరి ధాన్యం తూకాన్ని ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేశారు. రైతులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి తెచ్చి నా ధాన్యం 15 రోజులు గడుస్తున్నప్పటికీ పట్టించుకునే నాధుడే లేడని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రంలో గోనే సంచులు,వరి ధాన్యం తేమా శాతం చూసే యంత్రం, అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జాదవ్ చందర్,బర్ధాల్ బన్సి,గోతి హరిదాస్,తితిర్య రాయిలా,తదితరులు పాల్గొన్నారు.

### సివిల్ తగాదాల రాజీలలో ఆ పోలీస్ బిజీ బిజీ..? అక్రమ ఇసుక రవాణా..?

**రంగారెడ్డి జిల్లా, మాడ్గుల, మే 04: మన సాక్షి:**

రంగారెడ్డి జిల్లాలో రూరల్ మండలం గా పేరున్న మండలంలోని గ్రామాల్లో నిత్యం జరుగుతున్న నేరాలు, అసాంఘిక కార్యక్రమాలు, అక్రమ రవాణా వంటి కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయి. పోలీసుల పనితీరు పట్ల ఆ మండల ప్రజలతోపాటు ప్రజాప్రతినిధులు గుర్రుగా ఉన్నారు. ఆ మండల పోలీస్ స్టేషన్లో సీఐ, ఇద్దరు ఎస్ఐలతో పాటు 26 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. అదేవిధంగా మండల గ్రామాల్లో నేరాల నియంత్రణ కోసం రెండు పెట్రోలింగ్ వాహనాలు ఉన్నాయి. సుమారు 30 మంది పోలీసు యంత్రాంగం, పెట్రోలింగ్ వాహనాలు ఉన్నప్పటికీ మండల గ్రామాలలో జరుగుతున్న అక్రమ రవాణా, నేరాలు, దొంగతనాలు, చోరీలను నియంత్రించడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ పోలీస్ కేవలం సివిల్ తగాదాలు, అక్రమ దందాలలో తలదూరుస్తూ తమ విలువైన సమయాన్ని కేటాయిస్తూ తలమునకలై ఉన్నారని మండల ప్రజలు ప్రధానంగా ఆరోపిస్తున్నారు. గ్రామాలలో నిత్యం జరుగుతున్న దొంగతనాల నియంత్రణ, అక్రమ ఇసుక రవాణా, రోడ్లపై వాహనాల వేగ పరిమితిలో డ్రైవర్ల ఇష్టారాజ్యం వంటి వాటిని నియంత్రించడంలో ఆయన ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని మండల ప్రజలు విమర్శిస్తున్నారు.

### బీజేపీ, బిఆర్ఎస్ లకు బుద్ధి చెప్పాలి

**అందోలు, మే 04, మనసాక్షి**




జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ద్వారా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ అన్నారు.శనివారంఅందోల్ నియోజక వర్గంలోని పుల్కల్, చౌటాకూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని చాటేలా నాయకులందరూ సమన్వయంతో పనిచేయాలని మంత్రి కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను, గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. ఆందోల్ నియోజక వర్గంలో గతం లో ఉప ముఖ్యమంత్రి గా ఉన్నపుడు చేసినా అభివృద్ధి పనులు తప్పా కొత్తగా గత పది ఏండ్ల లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరగలేదన్నారు. నియోజక వర్గంలో ప్రతి మండలం లో మోడల్ స్కూలు లు, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాల లను అభివృద్ధి చేసి మెరుగైన విద్య ను అందించామన్నారు. నియోజక వర్గం అభివృద్ధి, రోడ్లు ను నిర్మించామన్నారు. సింగూర్ ద్వారా సాగునీరు అందించేందుకు కృషి చేశామన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల ను అమలు చేశామన్నారు. పుల్కల్ మండల కేంద్రానికి రాకపోకల కోసం బ్రిడ్జి నిర్మాణం చేపడతామన్నారు.ఆందోల్ నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే సుమారు 500 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామన్నారు. కార్యకర్తల సమావేశం లో పాల్గొన్న మహిళా కార్యకర్తలతో కలసి మాట్లాడారు. ప్రభుత్వము చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళేలా కృషి చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గంలో పరిశ్రమలను స్థాపించి ఉద్యోగ , ఉపాది అవకాశాలు నిరుద్యోగ యువతకు కల్పించేలా చర్యలు చేపట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు. అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే బలమన్నారు. కార్యకర్తలు లేనిది నాయకుడు కాలేడు అన్నారు. మహిళలను ఆత్మీయంగా పలకరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు.జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షేట్కార్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గా రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ రామచంద్ర రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి , గోవర్ధన్, యూత్ ప్రెసిడెంట్ ఉదయ్ తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రేవంత్ ఇచ్చింది రైతు భరోసా కాదు..రైతు బంధు మాత్రమే

## కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ నానాటికి పడిపోతుంది

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి




**సూర్యాపేట,మే 04,మనసాక్షి:**

ఇప్పటికీ వరకు రాష్ట్రంలో 65 లక్షల మందికీ ఐదు భరోసా ఇచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి తీవ్ర స్తాయిలో మండిపడ్డారు. అది నిజమైతే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. సూర్యాపేటలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రేవంత్ కొనసాగించింది కెసిఆర్ తీసుకువచ్చిన రైతు బంధు మాత్రమే అనీ రైతు భరోసా కాదన్నారు. రాష్ట్రంలో ఒక్కరికంటే ఒక్కరికి రైతు భరోసా ఇచ్చినా నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, ముక్కుకు నేలకు రాస్తా అంటూ సవాల్ విసిరారు.65 లక్షల మంది రైతులకు ఇచ్చింది రైతు భరోసా కాదు రైతు బంధు మాత్రమే అన్నారు.కెసిఆర్ ఇచ్చిన పథకాన్నే కొనసాగించారు తప్పా, రైతు భరోసా ఇవ్వలేదన్నారు. మోడీ రైతు చట్టాలను వెనక్కి తీసుకొని చెంపలు వేసుకున్న విధంగానే,ఐదు నెలలుగా ఆలస్యం చేసినందుకు,రైతులందరికీ రైతుబంధు ఇచ్చి రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి చెంపలు వేసుకోవాలని డిమాండ్ చేశారు. ఐదు నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లో రైతులు అప్పుల పాలయ్యారని అన్నారు. రైతు బంధు అనేది తెలంగాణ రైతుల హక్కు అన్న జగదీష్ రెడ్డి, రైతు భరోసా అని సిఎం మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు . కేసీఆర్ రైతులకోసం 7500 కోట్లు సిద్ధం చేస్తే,డిసెంబర్ 9న ఇవ్వాల్సిన రైతుబంధు కాంట్రాక్టర్లకు పంచిపెట్టారని ఆరోపించారు.

తనకు రైతు బందు రాలేదని వ్యవసాయ మంత్రి నే చెప్పినాక బుద్ధి తెచ్చుకుని ప్రజల్లో చులకన అయ్యామనే భావన తోనే తాజా హామీలు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు.రైతుబంధు రాలేదని అంటే చెప్పుతో కొడతా అన్న మంత్రి, రైతు బందు రాలేదని చెప్పిన మంత్రి, ముఖ్య మంత్రి ఎవరిని ఎవరు చెప్పుతో కొట్టుకుంటారో 13వ తేదీన పోలింగ్ బూతులలో ప్రజలే తేలుస్తారని జగదీష్ రెడ్డి అన్నారు.మీకు బుద్ధి చెప్పడానికి 13వ తేదీన తెలంగాణ రైతాంగం చెప్పులతో సిద్ధంగా ఉందన్నారు. రైతు సంక్షేమాన్ని వదిలి, రైతు శ్రేయస్సు కోసం అనేక పథకాలు తెచ్చిన కెసిఆర్ కు ఛాలెంజ్ చేయడానికి ముఖ్యమంత్రి కి సిగ్గుండాలి అని మండి పడ్డారు.రేవంత్ రెడ్డి మాటలు చూస్తే జాలేస్తుందన్నారు.నాలుగు నెలల్లోనే7 ఇంతటి ఘోరంగా విఫలమైన ముఖ్యమంత్రి దేశంలో ఎవరూ లేరని అన్నారు.రేవంత్ రెడ్డి అడ్డగోలు మాటలతో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ 10 శాతానికి పడిపోయిందన్న జగదీష్ రెడ్డి,లోక్ సభ ఎన్నికల పోలింగ్ నాటికి రోజుకు ఒక శాతం చొప్పున పడిపోతుంది అన్నారు.

# ఫెసిలిటేషన్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**శిక్షణాలకు హాజరుకాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్**

**సూర్యాపేట,మే 04,మనసాక్షి:**

లోక్ సభా ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కై ఫెసిలిటేషన్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సూచించారు. శనివారం స్థానిక ఎస్.వి ఇంజనీరింగ్ కళాశాలలో సూర్యాపేట నియోజక వర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణ సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులు అలాగే ఉద్యోగులు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వినియోగానికై ఏర్పాటు చేసిన పేసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజక కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకై పి.ఓ, ఏ.పి.ఓ లకు మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.అయో నియోజక పరిధిలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, ఈ నెల 3 నుండి 8 వరకు ఏర్పాటు చేసిన కేంద్రాల్లో తమ పోస్టల్ బ్యాలెట్ ఓటును సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఇప్పటి వరకు దాదాపు 275 వరకు ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని పేర్కొన్నారు. అదేవిదంగా ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల శిక్షణా తరగతులు హాజరు కానీ సిబ్బందికి చివరి అవకాశంగా ఈ నెల 7 న ఉదయం 10 గంటలకు ఎస్.వి ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణకు హాజరు కావాలని లేనియెడల ఎన్నికల నిబంధనల మేరకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు. ఏఆర్ఒలు వారిదగ్గరకూడ శిక్షణ కు రాని వారిపై కూడ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.ఫెసిలిటేషన్ సెంటర్లో ఎన్నికల సిబ్బంది కొరకు ఉద్యోగులకు చేసిన ఏర్పాట్ల పట్ల సూర్యపేట ఆర్డీవో ను తాసిల్దార్ చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాదవ రావు ,తహశీల్దార్లు సూర్యాపేట శ్యామ్ సుందర్ రెడ్డి, చివ్వేంల కృష్ణయ్య, పెన్ పహాడ్ మహీందర్ రెడ్డి ఎన్నికల విభాగం సిబ్బంది , ఎస్.ఎల్.ఎం.టి లు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో పంచాయతీల అభివృద్ధి సూన్యం



**రామసముద్రం,మే 04,మన సాక్షి:**

వైసిపి గత ఐదేళ్ల పాలనలో గ్రామ పంచాయతీ ల నిధులు ప్రభుత్వం ఇతర కార్యక్రమాలకు వినియోగించుకొని పంచాయతీ లకు మొండిచేయి చూపిందని, పంచాయతీ ల అభివృద్ధి ఏమాత్రం పట్టించుకోలేదని మదనపల్లె టిడిపి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాష అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలం లోని చెంబకూరు పంచాయతీ లో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా చెంబకూరు పంచాయతీ 1 వార్డు మెంబర్ కృష్ణమోహన్,6 వ వార్డు మెంబర్ రాధాకృష్ణ షాజహాన్ సమక్షంలో టీడీపీ లో చేరారు. వీరికి షాజహాన్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ఈకార్యక్రమంలో మాజీ సర్పంచి తిప్పన్న,కోవ కృష్ణమూర్తి, టేకుపల్లె రమణ,ఇలియాజ్ బాష,చాలపతినాయుడు,బీజేపీ నాయకులు ఇంజమ్ ఆనంద, కృష్ణమూర్తి ,జనసేన నాయకులు సనాఉల్లా, విష్ణు,,చంద్ర అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# అడవి పంది దాడిలో వృద్ధుడు మృతి

**లక్షెట్టిపేట్ మే 4 (మన సాక్షి)బీ**



లక్షెట్టిపేట మండలం ఎల్లారం గ్రామానికి చెందిన గొర్ల బాలయ్య(64)సంవత్సరాల వృద్ధుడు అడవిపంది దాడి చేయగా తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు తనకు ఉన్న బర్రెలను మేపడానికి రోజు మాదిరిగా గ్రామ శివారులో వాగుకు వెళ్లగా అక్కడ అడవిపంది దాడి చేయడంతో అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడి కొడుకు గోర్ల సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని లక్షెట్టిపేట్ ఎస్సై పెట్టేం చంద్రకుమార్ తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ పుట్టినరోజు వేడుకలు



**అడవిదేవులపల్లి,మే 04,మన సాక్షి:**

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి గ్రామపంచాయతీ కార్మికులకు బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో కూరగాయలు పంపిణీ చేసి,అనంతరం కనకదుర్గమ్మ ఆలయం ముందు పులిహోర,మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బండి నాగేశ్వర రావు, బండి నరసింహారావు,పాశం లక్ష్మయ్య,సింగల్ విండో డైరెక్టర్ పెద్దింటి వెంకటేశ్వర్లు,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు గొడుగు హనుమయ్య,బీసీ సెల్ అధ్యక్షులు రావుల నాగేశ్వరరావు, అన్నేబోయిన మల్లికార్జున్,శీలం వీరాంజనేయులు,పాతులోతు వినోద్,సాయం సతీష్,పోషమల్ల నరేష్,చెన్న బోయిన శ్రీకాంత్, గొడుగు సైదయ్య,ఇండ్ల నాగయ్య, యశ్వంత్,వినయ్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఎల్ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పార్థివదేహానికి నివాళులు అర్పించిన జడ్పిటిసి

**కొండమల్లేపల్లి, మే 04, మన సాక్షి:**



కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన మండలం మల్లేష్ యాదవ్ తల్లి మండలం మల్లమ్మ మృతి చెందడం బాధాకరమని కొండ మల్లేపల్లి జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. శనివారం కొండమల్లేపల్లి మండలం కేంద్రంలో మల్లమ్మ పార్దివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాడ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. మల్లమ్మ మృతి వారి కుటుంబానికి తీరనిలోటని అన్నారు. ఆయన వెంట సంగేపు మురళి తదితరులు ఉన్నారు.

# కల్తీ పాలు అమ్ముతున్న 5 గురు నేరస్తులు రిమాండ్ ...

**హత్నూర, మే 04,మన సాక్షి:**

హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో కల్తీ పాల తయారీ చేస్తూ పట్టుబడ్డ నేరస్తులు రిమాండ్. వివరాలకు వెళ్తే ఇలా ఉన్నాయి గత మార్చి 4 వ తేదీన హత్నూర మండలం గోవింద్రాజ్ పల్లి గ్రామ శివారులో బొమ్మ రాఘవేందర్ తన డైరీ ఫాం నందు నకిలీ పాలు తయారు చేసి, అట్టి పాలను ఒరిజినల్ పాలలో కలిపి బాగా మిక్సింగ్ చేసి కల్తి పాలు అమ్ముచున్నారని సమాచారం పోలీస్ వారికి రాగా ఎస్ ఐ పి, హత్నూర తన సిబ్బంది తో, ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ , అట్టి పాల డైరీ ని తనికిలు చేయగా 5 గురు వ్యక్తులు అట్టి మధు ప్రియ డైరీ ఫాం నందు పట్టుబడ్డారు.విచారించగా వారు పాల పౌడర్, నీళ్లలో బాగా మిక్స్ చేసి, నూనె లో పాలు కలిపి మిక్సీ పట్టి కల్తి పాలను తయారు చేసి వాటిని వారి వద్ద ఫాం లో ఉన్న ఆవుల నుండి పిండిన ఒరిజినల్ పాళ్ళలో కలిపి స్టేర్రింగ్ మెషీన్ లో బాగా మిక్స్ చేసిన కల్తి పాలను తయారు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. ఇట్టి విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి, శనివారం అట్టి 5 మంది నేరస్తులను ఏ 1. బొమ్మ రాఘవేందర్, ఏ 2. బొమ్మ శంకరయ్య ఇద్దరి గ్రామం గోవింద్రాజ్ పల్లి, ఏ 3. మంతోష్ రాయ్ , ఏ 4. వికాస్ కుమార్ పై ఇద్దరిది బీహార్ రాష్ట్రం, ఏ 5. అరిగే వినయ్ ఇబ్రహీంబాద్ గ్రామం నర్సాపూర్ మండలం ఉ. 09:00 గం.లకు గోవింద్రాజ్ పల్లి నందు అదుపు లోకి తీసుకొని, అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం సంగారెడ్డి కోర్టు కు తరలించారని హత్నూర ఎస్ ఐ కె సుభాష్ తెలిపారు .

# వైసీపీకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలి

**రామసముద్రం మే 04,మనసాక్షి:**



మండలంలోని పెద్దకురప్పల్లె పంచాయతీలో ని నారేపల్లె, తప్పానిపల్లె గ్రామాల్లో జడ్పీటీసీ రామచంద్రారెడ్డి సర్పంచ్ రెడ్డెప్పనాయుడు వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది.వారు సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్న ముఖ్య మంత్రి కావాలన్నారు, చంద్రబాబు చెప్పే భూట కపు హామీలు చెప్పిఓట్లు వేసుకోవాలని చూస్తున్నారని మీరు మోసపోవద్దు మనకు సంక్షేమ పథకాలు మన ఇంటికే రావాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీచేస్తున్న నిసార్ అహ్మద్ ఎంపి గా పోటి చేస్తున్నాపెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కి ఓట్లు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలన్నారు, ఇంటింటికి వైసీపీ మెనుఫెస్టో కరపత్రాలు ఇవ్వడం జరిగినది,ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సి హెచ్ రామచంద్రారెడ్డి సర్పంచ్ రెడ్డెప్పనాయుడు , హరినాయుడు,ఉపసర్పంచ్ దొరబాబు, సర్దార్ బాషా, గుణశేఖర్ విజయ్, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# సిపిఐ జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి**




**దేవరకొండ,మే 04,మనసాక్షి :**

సీపీఐ బలపరిచిన నల్లగొండ పార్లమెంట్ ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఈనెల 6న,సోమవారం దేవరకొండ పట్టణంలోని శివసాయి గార్డెన్ లో జరిగే ఇండియా కూటమి జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం దేవరకొండ సీపీఐ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో జరిగిన సీపీఐ పట్టణ శాఖ కార్యదర్శుల సమావేశానికి నర్సింహా రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ప్రజా స్వామ్యని ఖుని ఖుని చేస్తూ రాష్ట్రాల్లోని ప్రతిపక్ష ప్రభుత్వాలను పడగొడుతూ బీజేపీ మోదీ ప్రభుత్వం రాక్షస ఆనందాన్ని పొందుతుందని అన్నారు. ఈడి, సిబిఐ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలను మోదీ ప్రభుత్వం బీజేపీ జేబు సంస్థలుగా వాడుతూ బలమైన ప్రతిపక్ష నాయకులపై కేసుల పేరుతో బెదిరింపులకు గురిచేసి బీజేపీ లో చేర్చుకుంటుందని అన్నారు.బీజేపీ కుట్రలను తిప్పికొట్టి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. సీపీఐ బలపరిచిన నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకై 6న, జరిగే జనరల్ బాడీ సమావేశానికి ఇండియా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.మైనొద్దీన్,పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు, సహాయ కార్యదర్శులు పగిల్లా బుచ్చయ్య, తోటపల్లి నాగేష్, శాఖ కార్యదర్శులు వల్లమల్ల ఆంజనేయులు, కందుకూరి శ్రీను, లింగపల్లి వెంకటయ్య, జూలూరి జ్యోతిబస్, బొడ్డుపల్లి గెల్వయ్య, పర్వతం శ్రీను, ఎండి.జాకిర్, పర్వతం వేంకటాద్రి, వి.బక్కయ్య తదితరులున్నారు.

# శేరిపల్లి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**- మృతుడి వివరాలు తెలిస్తే పోలీసులకు సంప్రదించగలరు**

**దేవరకొండ,మే 04,మనసాక్షి :**



దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి దేవరకొండ మండల పరిధిలో చోటు చేసుకుంది. దేవరకొండ సి ఐ నరసింహులు ఘటన స్థలానికి చేరుకొని అక్కడ విచారణ చేపట్టగా ఒక వృద్ధుడు ఇటుక బట్టీల వద్ద గుర్తు తెలియని ఓ యాచకుడు మృతి చెందినాడు. ఎండ వేడిమికి తాళలేక మృతి చెందినట్లు ఉన్నది అని అన్నారు. మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వా ఆసుపత్రి కి తరలించడం జరిగింది.మృతుడి వివరాలు తెలిసే ఎవరికైనా సీఐ 8712670154, ఎస్సై 6304450576 ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరు.

# గాజు గ్లాస్ గుర్తుకు ఓటేయ్యండి

**-మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిని పాల్వంచ దుర్గ**

**మణుగూరు, మే 4, మనసాక్షి,**

మహబూబాబాద్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిని పాల్వంచ దుర్గ టేకులపల్లి సంతలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆమె శనివారం సాయంత్రం టేకులపల్లి మండలం లోని శని వారం సంతలో పర్యటించి విస్తృత ప్రచారం చేసారు. తనను ఎంపీగా గెలిపిస్తే భవిష్యత్తులో తాను చేయబోయే అభివృద్ధి పనులు, గత ఎంపీల అసమర్ధ పాలనను నిరుద్యోగుల ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తాను అని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాల్సిందిగా కోరుతున్నారు.

# సోషల్ మీడియా పై నిఘా పెంచాలి

**- జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్**

**సూర్యాపేట,మే 04,మనసాక్షి:**




లోక్ సభ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియాలో ఎన్నికలపై వచ్చే పోస్టులను క్షుణంగా పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తెలిపారు. సోషల్ మీడియాలో నల్గొండ, భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గాలకు సంబంధించిన పోటీ చేసే అభ్యర్థులు విమర్శించే విదంగా పోస్టులు చేయరాదని అలా చేసినచో అట్టి గ్రూప్ అడ్మిన్ పై తగు చర్యలు తీసుకోబడతాయని కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ ద్వారా పోస్టులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.సోషల్ మీడియా ప్రచారం పై ముందస్తు అనుమతులు తీసుకోవాలని తెలిపారు. పెయిడ్ న్యూస్, పెయిడ్ ఆర్టికల్స్ ఎప్పటికప్పుడు గుర్తించి వ్యయాన్ని అభ్యర్థి ఖాతాలో జమ చేయాలని సూచించారు. అదేవిదంగా జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని చెక్ పోస్ట్ లలో గట్టి నిఘా పెంచాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.బ్యాంకర్లు డిజిటల్ లావాదేవీలు అలాగే బ్యాంక్ లావాదేవీలు అలాగే పోస్టల్ శాఖ ద్వారా జరిగే లావాదేవీలపై గట్టి నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ఎఫ్. ఎస్. టి, ఎస్.ఎస్.టి టీములు మరింత ముమ్మర తనిఖీలు చేయాలని సూచించారు. తనిఖీలలో భాగంగా స్వాధీనం చేసుకున్న వాటికి రసీదు అందజేయాలని అలాగే బాధితులు ఇబ్బందులు పడకుండా ఆధారాలు చూపితే అందచేయాలని సూచించారు.

జిల్లాలో 32 బృందాలు విధుల్లో ఉన్నారని , జిల్లా అంతటా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉందని ప్రజలు పూర్తిగా సహకరించాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు నగదు రూ.277.38 లక్షలు, మద్యం 37369.21 లీటర్ల విలువ రూ. 149.16 లక్షలు, 46 వాహనాల విలువ రూ.24.56 లక్షలు, బంగారం, ఇతర ఆభరణాల విలువ రూ. 121.43 లక్షలు ఇతర వస్తువుల విలువ రూ. 93.51 లక్షలు మొత్తం 666.04 లక్షలు ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

# సబితమ్మకు రాజకీయ భిక్ష పెట్టిందే కాంగ్రెస్ పార్టీ

## టీపీపీసీ కార్యదర్శి బోధ మాధవ రెడ్డి

**మహేశ్వరం, మే 04, (మన సాక్షి )**



సబితమ్మకు రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ కాదా అని టీపీపీసీ కార్యదర్శి బోధ మాధవ రెడ్డి ప్రశ్నించారు. మహేశ్వర మండల కేంద్రం మ్యాక్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బోధ మాధవ రెడ్డి మాట్లాడుతూ సబితా ఇంద్రా రెడ్డిని కాంగ్రెస్ పార్టీ గుర్తించి రాజకీయ భవిష్యత్తు నుంచి ఆమెకు మొట్టమొదటి మహిళా హెూం శాఖా మంత్రి కూడా ఇచ్చి గౌరవించిన పార్టీ కాంగ్రెస్ అదే కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని పది సంవత్సరాలలో సబితమ్మ ఏం చేసిందని ప్రశ్నించారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి గెలిపిస్తే మహేశ్వరం చేవెళ్ల మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మహేశ్వర అభివృద్ధి కోసం అయినా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. 10 సంవత్సరాల కాలంలో బిజెపి అధికారంలో ఉన్న ఏం అభివృద్ధి చేసిందని ఆయన ప్రశ్నించారు.
కాంగ్రెస్ పార్టీని విమర్శించడం తప్ప ఏం చేశారని అన్నారు. మహేశ్వరం శ్రీశైలం జాతీయ హాజర అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు.
138సవత్సరాల పార్టీ చరిత్ర గల కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు.గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు మరువలేనిది అని అన్నారు.బీజేపీ 400 సిట్లు కోసం మైండ్ గేమ్ ఆడుతుందని అన్నారు. సౌత్ ఇండియా, నార్త్ ఇండియా లో బీజేపీ కి ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం లేదని అన్నారు.తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ 12 నుండి 14 సీట్లు రావడం ఖయం అన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్, బీజేపీ మధ్య ప్రధాన పోటీ ఉంటుందన్నారు.కేంద్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని బిజెపి ఓడిపోతుందని భయంతో నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు.
చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని మహేశ్వరం నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ దశగా ప్రజాపాలన అందిస్తూ నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేసిన ఉద్యోగులు

**కంగ్టి, మే 04, మన సాక్షి :-**




సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేశారు. దాంతో విధులకు హాజరుకానున్న ఉద్యోగులు బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# వడదెబ్బతో ఎంఈఓ మృతి..

## నివాళులర్పించిన పిఆర్టియు నాయకులు.

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే4,(మన సాక్షి)**



జగిత్యాల జిల్లా వెల్గటూర్, ఎండపల్లి, ధర్మపురి, బుగ్గారం మండలాల విద్యాధికారి బత్తుల భూమయ్య వడ దెబ్బ తగిలి శనివారం ఉదయం మృతి చెందగా, పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షుడు యాళ్ల అమర్నాథ్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద రావు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమయ్య సేవలు మరువలేని అని అన్నారు. ఇంకా వారి వెంట వెల్గటూర్ మండల అధ్యక్షులు నర్సింగమ్ , అసోసియేట్ అధ్యక్షులు జోగం శ్రీనివాస్, శంకర్, శేఖర్, కుమారస్వామి, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అమర్ నాథ్ రెడ్డి, ఆనంద్ రావు లు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొని వడదెబ్బ తగిలి మరణించిన భూమయ్య కుటుంబానికి ప్రభుత్వం చేయూత అందించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల శిక్షణా కార్యక్రమాలు, ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పోలింగ్ స్టేషన్లలో అన్ని సదుపాయాలు కల్పించాలని అమర్నాథ్ రెడ్డి, ఆనందరావు లు కోరారు

# ఘనంగా బిఎల్ఆర్ పుట్టినరోజు వేడుకలు కార్యకర్తల రక్తదానం..!

**మిర్యాలగూడ, మే 5 ,మన సాక్షి :**



మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి జన్మదినాన్ని శనివారం నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. బిఎల్ఆర్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆపద్బాంధవుడు బిఎల్ఆర్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా గర్వకారణంగా ఉందని, ఈరోజు దాదాపుగా వందమంది యువకులు రక్తదానం చేయడం జరిగిందని అన్నారు. బిఎల్ఆర్ రాజకీయాలకు రాకముందుకే గత పది సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని అలాంటి వ్యక్తి మన కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి శాసనసభ్యులు కావడం మన అందరి అదృష్టమని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని మన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమమే వారి సంక్షేమం అనే విధంగా బిఎల్ఆర్ బాటలో పయనించాలని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి జానా రెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి యావత్ భారతదేశం మొత్తం కూడా మన నల్లగొండ నియోజకవర్గం వైపు చూసేలా రఘువీర్ గెలుపు ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు స్కైలాబ్ నాయక్, పిసిసి సభ్యులు చిరుమర్తి కృష్ణయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలి శ్రీనివాస్, అర్జున్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, మోయిజ్, పందిరి అనిత, చల్లా నాగమ్మ , వెంకన్న, రుణాల్ రెడ్డి, లావూరి రవి నాయక్, కోడి రెక్క ఇంద్ర కుమార్, మాజీ కౌన్సిలర్లు ఆలగడప గిరిధర్, బల్గురు శ్రీనివాస్, చెనగోని యాదగిరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజార్, అదావత్ అశోక్ నాయక్, కృష్ణ, ఎంపీటీసీల జిల్లా కార్యదర్శి బెజ్జం సాయి, ఇజ్రాయిల్, జగ్గారెడ్డి, శేఖర్ రెడ్డి, వార్డ్ ఇన్చార్జులు గోదాల జానకి రామ్ రెడ్డి, పైడిమరి గోవర్ధన చారి, శరత్, చక్రి ,మొల్లాల అమృత రెడ్డి, విష్ణు, బూడిద సైదులు, అవుట శీను, బెజ్జం నాగరాజు, అబ్దుల్లా, అంబటి వెంకటకృష్ణ, పర్వేజ్ ఖాన్, మంగ్యా నాయక్, పసుపులేటి శేఖర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అత్తాపూర్ డివిజన్లో ఇంటింటి ప్రచారం

**రాజేంద్రనగర్ మే 4, మనసాక్షి :**

చేవెళ్లలో బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజారిటీ తో గెలవడం ఖాయమని పలువురు బిజెపి నాయకులు పేర్కొన్నారు. శనివారం బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా బిజెపి నాయకులు అత్తాపూర్ డివిజన్ రాంబగ్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను వివరించారు. చేవెళ్లలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి మూడు లక్షల మెజారిటీతో గెలుస్తున్నారని అన్నారు. పేదలకు సంక్షేమం జరగాలంటే కేంద్రంలో మోడీ ప్రధాని కావాలని అదేవిధంగా చేవెళ్లలో ఎంపీ గా కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మో%శీ%ద్ర సంగీత గౌరీశంకర్ విజయ్ కుమార్ %ూ% వెంకటేష్ శశికాంత్ శర్మ వెంకటరెడ్డి సరిత విజయ గాయత్రి జగన్ విజయ్ స్వామి వేణు రెడ్డి జిత్తు భాయ్ ముఖేష్ కిట్టు బాలకృష్ణ వినోద్ సాయి యాదవ్ లవ్ కుమార్ బల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డి నే గెలిపించండి.

**దోమ మండలం , మే4 మనసాక్షి:**



మోత్కూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మోత్కూరు గ్రామ కమిటీ అధ్యక్షులు కొత్తపేట ఆనంద్ ఆధ్వర్యంలో ప్రచారం జరిగింది . శనివారం ఉదయాన్నే ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డిని గెలిపించాలని ప్రత్యేకంగా ఓటర్లను కోరారు . ఇంటింటికి తిరుగుతూ చేతు గుర్తు యొక్క బొమ్మను చూపిస్తూ మీ అమూల్యమైన ఓటును ఈ చేతి గుర్తుకు వేయాలని ప్రత్యేకంగా చేతి గుర్తు బొమ్మను చూపిస్తున్నారు. పేదల ప్రభుత్వం అంటే కాంగ్రెస్ ప్రభుత్వమని అందుకే ప్రజా పాలన అనే నినాదం ప్రభుత్వం పేరు పెట్టిందని ప్రజల వద్దకే పాలన జరుగుతుందని ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. విడతలవారీగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని ఓటర్లకు తెలిపారు. మన రంజిత్ రెడ్డి గారిని గెలిపిస్తే చేవెళ్లను అభివృద్ధి చేయడంలో ప్రముఖ పాత్ర వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రకాంత్ రాఘవేందర్ రెడ్డి, గట్టు అంజిలయ్య సండే వెంకటయ్య, ఈడిగి రామచంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భగవంతుని కృప ఉంటే ఏదైనా సాధించవచ్చు

## భక్తితో 30వ సారి అగ్ని గుండం దాటిన రామకోటి రామరాజు



**గజ్వేల్,మే,04,మనసాక్షి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీ సీతారామ ఉమామహేశ్వరుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నాడు అగ్ని గుండాలు దాటుట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు 30వ సారి అగ్ని గుండాలు దాటుట కార్యక్రమాన్ని స్వామి వారి కృప కటాక్షలతో పూర్తి చేసున్నానని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గజ్వేల్ తో పాటు ఇతర గ్రామాల్లో,జిల్లాలో కూడా అగ్ని గుండాలు దాటానన్నాడు.శివుని జటాజూటం నుండి ఉద్భవించిన వాడే ఈ వీరభద్రుడన్నాడు.ఎ ఆపదలు దరి చేరకుండా ఉండాలని, అగ్ని గుండాలు ఓం నమశ్శివాయ పంచక్షరీ మంత్రాన్ని జపిస్తూ దాటుతారన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ సీజ్

**కుల్కచర్ల, మే 04,మన సాక్షి:**



అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్ చేసిన సంఘటన కుల్కచర్ల మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వెంకట్ రాములు ట్రాక్టర్ ను 3 మే 2024 అందాజ 8 గంటల సమయంలో ఇసుకను తరలిస్తుండగా పోలీసులు వారిని విచారణ చేయగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో కుల్కచర్ల స్థానిక ఎస్సై అన్వేష్ కుమార్ రెడ్డి సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది.

# ఉపాధి హామీ కూలీల దగ్గర కాంగ్రెస్ ప్రచారం.



**మంగపేట మే 4, మన సాక్షి ప్రతినిధి**

మంగపేట మండలం బోరు నరసాపురం, జబ్బొనీగూడెం గ్రామములో కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్ ఆధ్వర్యంలో శనివారం ఉపాధి హామీ కూలీల దగ్గర ప్రచారం నిర్వహించారు. కోడెల నరేష్ మాట్లాడుతూ. మహబూబాబాద్ (మానుకోట) పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలిపించి రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రిని చేయాలని కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే ప్రతీ మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఉపాధి హామీ కూలీలకు నాలుగు వందల రూపాయలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బండపల్లి యాకయ్య, నరసయ్య, మూగల ముసలయ్య, పెద్దబాబు, నూతనగంటి రాజు, మద్రి భాస్కర్, కొప్పాక శేషు, రమేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# సోనియమ్మకు రుణపడి ఉంటా..

## - ముఖ్యమంత్రి పాల్గొన్న జనజాతర సభలో కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి



**కొత్తగూడెం: మే 4, మనసాక్షి ,**

తనకు ఖమ్మం లోక్ సభ టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి ఎప్పటికీ రుణపడి ఉంటానని కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన జన జాతర సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి, పొంగులేటి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, ఉభయ జిల్లాల ఎమ్మెల్యేలు హాజరవగా.. వారి సమక్షాన ప్రసంగించారు. కేవలం 150 రోజుల్లో ఆరు గ్యారెంటీ లలో ఐదు గ్యారెంటీ లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. ఎన్నికల అనంతరం రుణమాఫీ, పక్కా ఇళ్లు, రేషన్ కార్డులు తదితర సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి.. అప్పటికే ఉన్న వాటిలో కోటి ఉద్యోగాలు పీకారని విమర్శించారు. రాముడి పేరు చెప్పి మత రాజకీయాలు చేస్తోందని చెప్పారు. మతాల చిచ్చు మనకొద్దని, తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**ప్రజలకు రఘురాం రెడ్డి ని పరిచయం చేసిన రేణుకా చౌదరి**

ముఖ్యమంత్రి పాల్గొన్న జన జాతర సభలో సభాధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూన%శీ%నేని సాంబశివరావు అభ్యర్థన మేరకు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి .. కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డిని వేదికపై నుంచి ప్రజలందరికీ పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..
అధిష్టానం ఆదేశం తో వచ్చిన ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని అత్యదిక మెజారిటీతో గెలిపించాలన్నారు. వారి ఆస్తులను ఆ రోజుల్లోనే ప్రజలకు, ప్రభుత్వానికి పంచిన గొప్ప వారని గుర్తు చేశారు. రాజ్యసభలో తాను, లోక్ సభలో రఘురాం రెడ్డి, ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ఉంటే రాష్ట్రానికి వచ్చే నిధులు ఎవ్వరూ ఆపలేరు అని రేణుక చౌదరి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత రామ సహాయం రఘురాం రెడ్డికి వచ్చే మెజారిటీ చూసి గల్లీ సందుల్లో ఉన్న బీఆర్ఎస్ నాయకుల గుండెలు అదరాలి అని, అంత గొప్పగా ఫలితం ఇవ్వాలని కోరారు.

# విద్యుత్ షాక్ తో మహిళ మృతి,

## మరో యువతీకి గాయాలు..!

**మిర్యాలగూడ, మే 5 మన సాక్షి :**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ విషాద సంఘటన చోటుచేసుకుంది. విద్యుత్ షాక్ తో ఓ మహిళ మృతిచెందగా ... ఆమె బంధువైన ఓ యువతి తీవ్రంగా గాయపడిన సంఘటన మిర్యాలగూడ పట్టణంలోని సుందర్ నగర్ లో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక సుందర్ నగర్ లో గుంజ వెంకటమ్మ నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో రమణ బట్టలు ఆరేస్తుండగా ఇనుప దండానికి కరెంట్ సరఫరా జరిగి విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. అక్కడే ఉన్నటువంటి రమాదేవి ఆమెను రక్షించేందుకు వెళ్లి తీవ్రంగా గాయపడగా.. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ==

# భానుడి ఉగ్రరూపం

**మే 4/మనసాక్షి,**

తెలుగు రాష్ట్రాలలో సూర్యుడు నిప్పులు కురిపిస్తున్నాడు. గతములో ఎన్నడూలేని విధముగా ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 8గంటల నుండే భానుడు ఉగ్ర ప్రతాపం చూపడంతో ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మండుటెండలకు తోడు ఉక్కపోత కూడా ఎక్కువవడం తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మే నెల మొదట్లోనే ఎలా ఎండలు పేలుస్తుంటే ఇంకా ముందు ముందు ఇంకెంత దారుణమైన ఎండలు చూడాలోనని ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.భానుడి భగభగలకు మరియు వడగాలూలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.ప్రధానంగా తెలంగాణాలో సూర్యుడు నిప్పుల వాన కురిపిస్తున్నాడు. తెలంగాణాలో 46 డిగ్రీలపైనే గరిష్ట ఉష్ణోగ్రత మొదలయ్యాయి.ఇప్పటికే తెలంగాణలోని పలు జిల్లాలలో రెడ్ అలెర్ట్ మరి కొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించారు. ఇవాళ రేపు అధిక ఉష్ణోగ్రత మొదలువ్వడం తో పలు జిల్లాలలో వడగాలూలు కొనసాగుతాయని వాతావరణ శాఖ వెల్లడించింది.
మరో వైపు ఈ నెల 6,7 తేదీలలో పలు జిల్లాలో మోస్తారు వర్షాలు కురుస్తాయని సూచించింది.

# బిజెపి ఎన్నికల ప్రచారం

## అప్ కీ బార్ చార్ సౌ పార్ లో భాగస్వామ్యం కావాలి

**ఎల్లారెడ్డి, మే 04, మన సాక్షి:**



బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ యెల్లారెడ్డి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ను చేపట్టారు . నియోజకవర్గంలోనీ రామారెడ్డి, సదాశివ నగర్,తాడ్వాయి, లింగం పేట్ , ఎల్లారెడ్డి మండలాల్లో బిబి పాటిల్ ఎన్నికల ప్రచారం నిర్వహించరు.బీ బీ పాటిల్ నీ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆయనకు ఘనస్వాగతం పలికారు. రామారెడ్డి, లింగం పేట్ లో మహనీయుల విగ్రహాలకి పూలమాల వేసి నివాళు లర్పించారు. సదాశివ నగర్ లో వినూత్న రీతిలో ప్రచారం చేపట్టారు. ఎంపీ అభ్యర్థి ఎడ్లబండి పై రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ అభివృద్ధి మోడీ తోనే సాధ్యం అని, అప్ కీ బార్ చార్ సౌ పార్ లో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ పదేళ్లలో మోడీ ప్రభుత్వం సహకారంతో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ను అభివృద్ధి చేశానని, ఇంకా పెండింగ్ పనులను పూర్తి చేయాల్సి ఉందని చెప్పారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు, జాతీయ రహదారులు, రైల్వే లైన్, ఇంకా ఎన్నో రకాల అభివృద్ధి పనులు పూర్తి చేశానని తెలిపారు. దేశాన్ని విశ్వగురువుగా నిలిపిన మోడీ మరోసారి ప్రధాని అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశం కోసం, ధర్మం కోసం బిజెపి పని చేస్తుందని తెలిపారు. పేద అట్టడుగు వర్గాల ప్రజలకు బిజెపి చేయూతనిస్తుంది అని చెప్పారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన గ్యారెంటీ లపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని, మోడీ గ్యారంటీ పై ప్రజల్లో ఆదరణ లభిస్తుంది అని పేర్కొన్నారు. ఇటీవల మన నియోజకవర్గం లో జరిగిన జనసభ లో

మోడీ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేసారు . ఈ నెల 13 న జరిగే ఎంపీ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించి జహీరాబాద్ సీటును మోడీ కి బహుమతి ఇవ్వాలని కోరారు .

# కవితమ్మ తోనే మానుకోట అభివృద్ధి

## డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

**చిన్న గూడూరు మే 4 మన సాక్షి**




ప్రశ్నించే తెలంగాణ ప్రజల మానుకోట గొంతుక బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలోని జయ్యారం, మంగోలి గూడెం, మన్నెగూడెం, పగిడిపల్లి, ఉగ్గంపల్లి, చిన్న గూడూరు,గుండం రాజు పెల్లి గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాలు శనివారం మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాలలో ఆయన మాట్లాడారు. నా బిడ్డను ఆశీర్వదించాలని మానుకోటాలు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఆమెను గెలిపిస్తే తప్పకుండా మానుకోట పార్లమెంట్ పరిధిలోని అన్ని మండలాలు గ్రామాలను నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తుందని అన్నారు. చిన్న గూడూరు మండల కేంద్రం ఎవరో ధర్నా చేస్తే రాలేదని నేనే స్వయంగా అప్పటి కలెక్టర్ వాకాటి కరుణ వేయడానికి వివరించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మండలం వచ్చేటట్లు కృషి చేశానని అన్నారు. చిన్న గూడూరు మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చానని నిర్మాణం కూడా పూర్తయిందని నలుగురు వ్యక్తులు లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా అడ్డుపడుతున్నారని వారి ఉడత ఊపులకు మీరు ఏమి భయపడకూడదని లబ్ధిదారులు మీ ఇండ్లలోకి మీరు ఆనందంగా వెళ్ళొచ్చని ఎవరైనా అడ్డొస్తే మీ తరపున ఎదిరించి ధర్నా చేస్తానని మీరు అధైర్య పడకండి మీకు అండగా నేనున్నానని అన్నారు. ఈ మండలం ఆడబిడ్డ మానుకోట పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నా కూతురు మాలోత్ కవిత కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వల్లూరు వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు డి.ఎస్ రాంసింగ్, ప్రధాన కార్యదర్శి కర్రే దారాసింగ్, నాయకులు వల్లూరి చెన్నారెడ్డి, మాజీ సర్పంచులు కొమ్ము మల్లయ్య, చెవుల ముత్తయ్య, 10 గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం

**కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల వెంకటి**

**ఇల్లంతకుంట ఏప్రిల్ 04మన సాక్షి:**



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, దళిత సోదరులు కష్టపడి కాంగ్రెస్ జెండా ఎగుర వేయాలని మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి అన్నారు. మండల కేంద్రంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు మచ్చ రాజేశం అధ్యక్షతన దళితుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్బంగా పసుల వెంకటి మాట్లాడుతూ శాసన సభ ఎన్నికల్లో కష్టపడి పనిచేసినట్లె పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎలుక పెల్లి సంపత్ ,అల్వాల కోటి, లక్ష్మణ్, మల్లికార్జున్ ,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు లింగం, నరేష్, లింగయ్య, ఎలుక రామస్వామి, అనిల్,గజ్జల కరుణతదితరులుపాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఇంటి వద్ద ఓటింగ్

**నేలకొండపల్లి, మే 4 మన సాక్షి :**



మండలం లోని వివిధ గ్రామాలలో ఇంటి వద్ద ఓటింగ్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నారు. రెండో రోజు శనివారం మండలం లోని పలు గ్రామాలలో మొత్తం 39 మంది ఓటింగ్ ను వినియోగించుకున్నారు. రూట్ నెంబర్ 5 లో మొత్తం 40 మంది కి గాను 39 మంది ఓటింగ్ లో పాల్గొన్నారు. బైరవునిపల్లి లో ఓటు వేయకుండానే ఒకరు మృతి చెందారు. దీంతో రూట్ లో ఇంటి వద్ద ఓటింగ్ పూర్తి చేసినట్లు మండల కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి యం.యర్రయ్య తెలిపారు. అదే విధంగా రూట్ నెంబర్ 6 లో 39 మంది కిగా ను 37 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. గువ్వలగూడెం లో ఇరువురు హస్పిటల్ లో ఉండటంతో ఓటు వేయలేకపోయారు. రెండో రోజు 19 మంది ఓటు వేశారని డిప్యూటీ తహశీల్దార్ ఇమ్రాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ ఆఫీసర్స్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తలసేమియా బాధితుల రక్తదాన శిభిరం విజయవంతం

**నేలకొండపల్లి, మే 4 మన సాక్షి:**



మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండ్రస్టీస్ మేనేజింగ్ డైరెక్టర్ నామా కృష్ణయ్య జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరం విజయవంతమైంది. మండలంలోని రాజేశ్వరపురం ఫ్యాక్టరీలో ఉద్యోగులు శనివారం ఆత్మీయ సమ్మేళనం ను నిర్వహించారు. తొలుత ఏర్పాటు చేసిన కేక్ ను కృష్ణయ్య చేతుల మీదుగా కట్ చేశారు. అనంతరం తలసేమియా బాధితుల కోసం పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిభిరం ను నిర్వహించారు. ఈ శిభిరంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ వై. కోటయ్య. ఫైనాన్స్ జీయం ఎస్.వెంకటేశ్వర్లు, మేనేజర్ హెచ్.ఆర్. యం.నరేష్ లతో పాటు అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి ధర్మపురి అర్వింద్ కి మద్దతుగా ప్రచారం



**జగిత్యాల జిల్లా ప్రతినిధి,మే4,(మన సాక్షి)**

లోక్ సభ ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ కి మద్దతుగా జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి స్థానిక మహిళలతో కలిసి నరేంద్ర మోడీ అభివృద్ధి పథకాల గురించి వివరించి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ని గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి బొడ్డు పెద్ద గంగన్న, జిల్లా కోశాధికారి సుంకేట దశరథి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్నేని రమేష్, వంగ మధుకర్ రెడ్డి, శేఖర్, మహేందర్, మధు, చింటూ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి జీవరెడ్డి ని ఎంపీ గా గెలిపించండి

**- సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,మే4,(మన సాక్షి)**



ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జీవన్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరారు శనివారం నాడు కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిసిన సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాబట్టి ఎల్లప్పుడూ ప్రజల వెన్నంటి ఉండే నాయకుడు జీవన్ రెడ్డి అని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు కృష్ణారావు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లాకాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు జలపతి రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి సిరిపూర్ మాజీ సర్పంచ్ నల్ల బాపు రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటికి పోల్ చిట్టిల పంపిణీ

**కంగ్టి, మే 04, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో 16 బూత్ బిఎల్ఓ అంగన్వాడి టీచర్ సువర్ణ 18 బూత్ బిఎల్ఓ అంగన్వాడి టీచర్ ప్రేమల తమ, తమ బూత్ లలో శనివారం ఓటర్ స్లిప్పుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈ పోల్ చిట్టీ తీసుకోని వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలన్న ఓటర్ లకు సూచించారు. ఈ పోల్ చిట్టిలో క్రమ సంఖ్య పేరు ఉంటుందన్నారు. దీన్ని జాగ్రత్త పెట్టుకొని పోలింగ్ బూత్ కు వెళ్లే సమయంలో తీసుకెళ్లాలని కోరారు.

# రంజిత్ రెడ్డి కి మద్దతుగా ఇంటింటి ప్రచారం



**కాంగ్రెస్ పార్టీ నాయకుడు నవారు మల్లా రెడ్డి**

**మహేశ్వరం,మే 04, (మన సాక్షి )**

చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకుడు నవారు మల్లా రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, అల్మాస్గూడ గ్రామం డివిజన్ 24 లో బూత్ నం :255,256 లలో శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలసి విశాఖ నగర్ ఫేస్ 3 కాలనీ,ఏ ఆర్ సి ఆర్ కాలనీ ,ఎస్ ఆర్ హిల్స్ కాలనీ ,వెంకటేశ్వర నగర్ కాలనీ లలో గడప గడపకు వెళుతూ కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోని ప్రజలకు వివరిస్తూ చేతి గుర్తు పైన ఓటు వేసి గడ్డం రంజిత్ రెడ్డి ని గెలిపించాలని కాలనీ వాసుల్ని కోరటం జరిగింది.ఈ ప్రచారంలో జి లక్ష్మయ్య గౌడ్ ,ఎల్ నిరంజన్ ,జి సత్తి రెడ్డి ,శ్రీను చారి ,శంకర్ ,పరమేష్ చారి ,కృష్ణ ,శశిధర్రెడ్డి,చంద్రం ,తిరుపతయ్య ,శ్రీను ,జె అశోక్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేట కు గ్రీన్ సిగ్నల్...!

**పోలీసు బందోబస్తు ను కోరిన మత్స్యశాఖ అధికారులు.**

**నేలకొండపల్లి, మే 4 మన సాక్షి :**

మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సభ్యుల మధ్య వివాదం వలన చేపల వేట అధికారుల సమక్షంలో చేపల వేట కు జిల్లా అధికారులు అనుమతి ఇచ్చారు. నేలకొండపల్లి మండలం లోని బైరవునిపల్లి మత్స్యపారిశ్రామిక సహకార సంఘం లో సభ్యుల మధ్యయ నెలకొన్న వివాదం తారా స్థాయికి చేరింది. ఇప్పటికే చెరువులో ఉన్న టన్ను చేపలు మృత్యువాత పడ్డాయి. మిగిలిన కొద్ది చేపలు కూడ చేతికి వచ్చే పరిస్థితి కనిపించటం లేదు. సభ్యుల మధ్య పంతం పెరుగుతుండటంతో గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా తాజాగా 32 మంది ఇరువర్గాల సభ్యుల పై స్థానిక పోలీసులు బైండోవర్ కేసులు కూడ నమోదు చేశారు. మతు శాఖ అధికారులు రెండు వర్గాల సభ్యులతోసమావేశం ఏర్పాటు చేయగా... ఒక వర్గం చేపల వేట తాము చేయలేమని లిఖితపూర్వకంగా అందించారు. దీంతో మత్స్యశాఖ ఏడీ ఆంజనేయస్వామి శాఖ అదికారులు సమక్షంలో ఇతర మత్స్యకారుల తో చేపల వేట సాగించేందుకు అనుమతి ఇచ్చారు. అదివారం చెరువులో చేపల వేట సాగించనున్నారు. ఈ నేపథ్యంలో చేపల వేట సమయంలో చెరువు కట్ట పై రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఏ పార్టీ కి చెందిన నాయకులు కూడ రావద్దని సూచించారు. చేపల వేటఅనంతరం చేపల విక్రయం విషయం ను తెల్చకపోవటంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని చెరువులో చేపలు గ్రామస్తులకు తక్కువ రేటు కు ఇవ్వాలని కోరుతున్నారు. శాఖ పరంగా చేపల వేట తో రెండు వర్గాల మధ్య నెలకొన్న వివాదం కు తెర దించారు.

# పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి వసతులు కల్పించాలి

**పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,మే4,(మన సాక్షి)**



ఈనెల 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగ ఉపాధ్యాయులకు అవసరం ఉన్న అన్ని సదుపాయాలని కల్పించాలని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు కు పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి, బోయిన్ పల్లి ఆనందరావు ప్రాతినిధ్యం చేశారు. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా రిసెప్షన్ సెంటర్లలో ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని, ప్రతి కౌంటర్లో ఉన్న సిబ్బందికి సరిపడా కూలర్లు అమర్చాలని, ఎన్నికల సిబ్బందిని పోలింగ్ స్టేషన్లో తీసుకెళ్లే వాహనాలు ఎక్కువ సంఖ్యలో అందుబాటులో ఉంచాలని, రిసెప్షన్ సెంటర్లో ఉద్యోగ ఉపాధ్యాయులకు అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలని అలాగే ప్రతి పోలింగ్ స్టేషన్లో తప్పనిసరిగా కూలర్లు , చల్లని త్రాగునీరు అందుబాటులో ఉండే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రాంబాబు ని వారు కోరారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# ప్రజల చూపు భాజపా వైపు.



**అరుణమ్మ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుందాం.**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి.**

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, మే 04, మనసాక్షి :**

మహబూబ్ నగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరుణమ్మ గెలుపు కోసం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచారం 6వ రోజు షాద్ నగర్ లో ఫరూఖ్ నగర్ మండలంలోని హాజిపల్లి, కిషన్ నగర్, చించొడ్ తదితర గ్రామాల్లో ఉధృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది.ప్రచార కార్యక్రమంలో భాగంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు భాజపా వైపే మొగ్గు చూపుతున్నారని అన్నారు. మన బిజెపి అభ్యర్థి అరుణమ్మ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించుకొని మహబూబ్ నగర్ పార్లమెంట్ ను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ప్రపంచ దేశాలు మొత్తం మోదీ వైపు చూస్తున్నారని అన్నారు.ఉగ్రవాదం అణిచివేసి రామ రాజ్య స్థాపనకు కృషి చేస్తున్నారని అన్నారు. చించొడ్ గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న దగ్గర కి వెళ్లి అరుణమ్మ కు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి ప్రజలు మరొకసారి మోసపోవద్దని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని కోరారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు. మోదీ సంక్షేమ కార్యక్రమాలు అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏకాదశి సందర్భంగా ప్రత్యేక అలంకరణలో మంగళాకారుడి దర్శనం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 4 మనసాక్షి**



అలంకారాలకు నిలయం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో నేటి శనివారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మూలవిరాట్ స్వామివారికి నామము రూపంలో అద్భుత అలంకరణ గావించిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు.

ఈ ప్రత్యేక అలంకరణలో స్వామివారిని దర్శించుకోవడానికి ఉదయం నుంచే ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారని ఆలయ ఈఓ ఏబీ రవీందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ నుదుటిన ధరించే నామం లో శ్రీచూర్ణం (కుంకుమ) అమ్మవారికి తిరుమణి (తెల్లటి నామం) స్వామివారికి ప్రతిరూపం ఆ తిరుమణి అలా ముక్కుపై దాకా ఉండే గీతను పాదం అంటారు. సాంప్రదాయ వాడుకలో తిరుమణికాప్పు, ఊర్ధ్వ పుండ్రం, అని పలుకుతూ ఉంటారు. నేటి ఏకాదశి సందర్భంగా ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారు ఆ చక్కటి నామము రూపంలో అలంకరించుకొని భక్తులకు దర్శన భాగ్యం అనుగ్రహిస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, అర్చకులు వేణుగోపాల చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ భక్తబృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నీలం మధు గెలుపుకు పనిచేయాలి



**గజ్వేల్,మర్కుక్,మే,04,మనసాక్షి**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపుకోసం పాములపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ వంతు కృషిగా గెలుపే లక్ష్యంగా పనిచేయాలి అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్ తెలియజేశారు.శనివారం ఎన్నికల ప్రచారం లో భాగంగా ఉపాధిహామి కులీలా దగ్గర కు వెళ్లి చేతి గుర్తుకు ఓటు వేసి నీలం మధు గెలుపుకోసం మీ వంతు సహాయం చేయాలి అని కోరడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తప్పకుండా ఎన్నికల తరువాత నెరవేస్తాం అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్,గ్రామ అధ్యక్షుడు క్రాంతి కుమార్,బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,ఉపసర్పంచ్ పద్మ నర్సింలు,నాగరాజు,లక్ష్మణ్, మంగి కిషన్,కొండల్ రెడ్డి, మల్లేష్,మహేష్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయండి

**రాష్ట్ర పిసిసి సెక్రెటరీ ఉదయ మోహన్ రెడ్డి**

**శంకర్‌పల్లి: మే 04: (మన సాక్షి):**



చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర పిసిసి సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి, మండల, మున్సిపల్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, వై ప్రకాష్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం శంకర్‌పల్లి మండల పరిధిలోని జన్వాడ, సంకెపల్లి, మహారాజ్ పెట్, దొంతాన్ పల్లి గ్రామాలలో మైసయ్య, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. జన్వాడ గ్రామంలోని వివేకానందుని విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించిన పేదల పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి చేరుస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఐఎన్ టి యుసి జనరల్ సెక్రెటరీ శేరి అనంతరెడ్డి, జడ్పిటిసి గోవిందమ్మ గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నసిరుద్దీన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ పెంటయ్య, చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ సమీ ఖురేషి, రాజు గౌడ్, నాయకులు తౌఫిక్, బొల్లారం వెంకట్ రెడ్డి, సట్టగల్ల శ్రీధర్ గౌడ్, ప్రశాంత్ కుమార్, ప్రవీణ్ కుమార్, యాదయ్య గౌడ్, మైమూద్, బల్వంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, కాశెట్టి మోహన్, మాదిరెడ్డి సమ్మిరెడ్డి, ముప్పిడి వెంకట్ రెడ్డి, నారాల విజయపాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మధు, రఘునందన్ రెడ్డి, శ్రీకాంత్ ముదిరాజ్, అస్లాం, మాజీ ఎంపీటీసీలు ఎజాస్, అశోక్ కుమార్, కౌన్సిలర్లు శ్రీనాథ్ గౌడ్, చంద్రమౌళి, మాజీ ఎంపీపీలు నర్సింలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు శ్రీధర్, రవీందర్ గౌడ్, చేవెళ్ల బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమ్య రెడ్డి, నాగమణి, ప్రత్యూష, పుష్పమ్మ, సుశీల, మహమ్మద్ ఆలియా ఆఫీస్, అమృత పాల్గొన్నారు.

# చేబర్తి గ్రామంలో బిఆర్ఎస్ గడప గడపకు ప్రచారం



## బిఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయం

**గజ్వేల్,మర్కుక్,మే,04,మనసాక్షి**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని మెదక్ పార్లమెంట్ సభ్యునిగా ప్రశ్నించే గొంతుకగా పార్లమెంటుకు పంపించాలని మండల ఎంపీపీ పాండుగౌడ్ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి అన్నారు. మండలంలో చేబర్తి గ్రామంలో బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను పంచుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అనంతరం ఉపాధి హామీ పథకం వద్ద ఉన్న గ్రామ ప్రజలకు కరపత్రాలు పంచుతూ,ఉన్నత చదువులు చదివిన కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. చదువు విలువ తెలిసినోడు గెలిచిన వెంటనే మెదక్ జిల్లాలో నిరుద్యోగ యువతకు పివిఆర్ ట్రస్ట్ పేరుతో కోచింగ్ సెంటర్లు మరియు పట్టుదలతో చదువుతున్న వారికి ఉచిత విద్య వంటి అవకాశాలు కల్పిస్తఅన్నటువంటి నాయకునికి ఈ ఎన్నికల్లో పట్టం కట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్,వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రామదాసు గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గ్యార మల్లేశం,

చేబర్తి తాజా మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,తాజా మాజీ ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాములు

గౌడ్,రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షుడు జాలని బల్ నరసయ్య,గ్రామ మాజీ వార్డ్ మెంబర్లు తోట ఆంజనేయులు,జయరాం, చాట్లపల్లి బాల నర్సయ్య, కొండ గాలేష్,బిఆర్ఎస్ నాయకులు తోట గంగాధర్, తోట బాలకృష్ణ,శమ్మని వెంకటేష్,బబ్బురి జగదీష్ గౌడ్,శమ్మని భాస్కర్,గ్యార శ్రీశైలం,ర్యాకం కనకయ్య, శమ్మని రాజు,ర్యాకం అనిల్, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ నియోజకవర్గ గౌడ సమ్మేళనం.

**గత పదేళ్ళలో గౌడ గౌడన్నలను పట్టించుకోలేదు.**

**ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి.**



**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, మే 04, మనసాక్షి :**

షాద్ నగర్ కుంట్ల రాంరెడ్డి గార్డెన్ లో గౌడ సంఘము నేతలు గౌడ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ గౌడ సమ్మేళన కార్యక్రమానికి గౌడ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. గౌడ సోదరులంతా నా కుటుంబ సభ్యులు, గౌడ సోదరులకు నేను చెప్పేది ఒక్కటే మనం అంత కలిసి మంచి ఎమ్మెల్యేను గెలిపించుకున్నాం. అలాగే మంచి వ్యక్తి మన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని కూడా గెలిపించుకుందాం అని అన్నారు, ఒక గౌడ బిడ్డ వంద మందితో సమానం అని ఎన్నికల్లో పని చేసి మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మీ గౌడ సంఘం నుంచి మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు, మీ గౌడ కులానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేల అందుబాటులో ఉంటుంది అని అన్నారు, గత 10 ఏండ్లలో మీ గౌడలను పట్టించుకోలేదు కాబట్టి మీ ఓటుతో బీజేపీ, బిఆరెస్ కు బుద్ది చెప్పాలని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. గౌడ సంఘాలకు, గౌడ మిత్రులకు కాంగ్రెస్ పార్టీలో మాత్రమే అభివృద్ధి ఉండే, గతంలో 10 ఏండ్లు పరిపాలించిన గత ప్రభుత్వం రాజకీయంగా, వ్యాపారంగా, గౌడ సంఘాలను ఎంతో ఇబ్బంది పెట్టి కించపరిచారు, కాబట్టి అలాంటి ఆరాచకపు పార్టీలను తరిమికొట్టే సమయం వచ్చింది, మన పాలమూరు ముద్దు బిడ్డ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గారికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి అని అన్నారు, మీ సమస్యలన్నీ కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుంది అని అన్నారు, ఎల్లప్పుడూ మీకు తోడుగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది అన్నారు, అంతే కాకుండా మన అదృష్టం మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతన్న, కాబోయే ఎంపీ వంశన్న మన పాలమూరు బిడ్డలు కాబట్టి మన నియోజకవర్గన్ని ఎంతో అబువృద్ధి చేసుందాం అన్నారు, ఎక్కడ మీకు ఎలాంటి అవకాశం ఉన్న మీకు కాంగ్రెస్ పార్టీ , నేను, ప్రతాపన్న అంత కలిసి మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ బాలరాజు గౌడ్, గోవర్ధన్ గౌడ్, సుదర్శన్ గౌడ్, కట్ట వెంకటేష్ గౌడ్, ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్, మాజీ సర్పంచులు రాఘవేందర్ గౌడ్, రాములు గౌడ్, ఆశన్న గౌడ్, మాజీ ఎంపీటీసీ శేఖర్ గౌడ్, కుమార్ గౌడ్, ప్రభు లింగం గౌడ్, రాములు గౌడ్, గోవర్ధన్ గౌడ్, మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, గౌడ సంఘం నేతలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# దేశాభివృద్ధి ఒక్క బీజేపీతోనే సాధ్యం..

## మండలంలో బిజెపి ఇంటింటా ఎన్నికల ప్రచారం

**అందోలు, మే04, మనసాక్షి**



దేశాభివృద్ధి ఒక బీజేపీతోనే సాధ్యమని బిజెపి మండల అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు శివచందర్,వని రమేష్ లు అన్నారు. శనివారం ఆందోలు మండలంలోని కన్సాన్ పల్లి లో బిజెపి నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు ఓటర్ లకు తెపియచేశారు. ఇతర పార్టీలు ఆచరణకు అమలు కానీ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను మభ్యపెట్టి మరోసారి ప్రజలను మోసపుచ్చే ప్రమాదం ఉందని వారసత్వ రాజకీయాలు అవినీతి పాల్పడే పార్టీలు ప్రజల అభివృద్ధి చేయలేవని ప్రజలకు తెలియజేప్పుతూ మోదీ సారథ్యంలో బీజేపీ ప్రభుత్వం మాత్రమే ప్రజలకు సేవ చేస్తుందని తెలిపారు. నరేంద్ర మోడీ దేశ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశానికి ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. భవిష్యత్ తరాలు అభివృద్ధి, పేద కుటుంబాలకు అండగా ఉంటూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం కూడా ఖాయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ,భారత రాష్ట్ర సమితి ఈ రెండు పార్టీలు కూడా అమ్ముడుకొనుడు పార్టీలని ప్రజలకు వివరించారు. మరోసారి బిజెపి ప్రభుత్వాన్ని గెలిపించి అభివృద్ధిని చేసే అవకాశం కల్పించాలని కోరారు. ప్రజలు స్థిరమైన ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. కుటుంబ పార్టీలు, అవినీతి పార్టీలు కలిసి కాంగ్రెస్ నేతృత్వంలో ఫ్రంట్ ఏర్పాటు చేశాయని ఎద్దేవా చేశారు. కుటుంబ పార్టీలు, అవినీతి పార్టీలు కలిసి అధికారం కోసమే పగటి కలలు కంటున్నాయన్నారు. దేశానికి బీజేపీ ఎంతో అవసరమని, విశాల ధృక్పథంతో ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీకి మద్దతుగా నిలబడాలని కోరారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కల్వమీది రమేష్, మాజీ సర్పంచ్ సంగారెడ్డి, నాయకులు భూమయ్య,గోపాల్, ప్రకాశం,రాజు, యాదయ్య పాల్గొన్నారు.

# పార్టీకి ద్రోహం చేసిన కౌన్సిలర్లకు సంబంధం లేదు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,మే4,(మన సాక్షి)**

పార్టీకి ద్రోహం చేసినా కౌన్సిలర్లకు తమ పార్టీతో సంబంధం లేదని జగిత్యాల బి అర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, కార్యవర్గ సభ్యులు శనివారం నాడు సాయంత్రం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక సమయంలో బి అర్ ఎస్ పార్టీ జారీ చేసిన విప్ ను ధిక్కరించి తప్పుడు ఓటు వేసినందున పలువురి కౌన్సిలర్లపై అనర్హత వేటు వేయాల్సిందిగా జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారికి చేయడం జరిగిందని వారు తెలిపారు.పార్టీ కి ద్రోహం చేసిన కౌన్సిలర్ లకు బీ అర్ ఎస్ పార్టీ తో ఎటువంటి సంబంధం లేదని జగిత్యాల బి అర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు కార్యవర్గ సభ్యులు శనివారం సాయంత్రం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యతోనే జీవితాల్లో వెలుగు...

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వార్షికోత్సవంలో -మున్సిపల్ చైర్మన్ ఎం సి రాజమౌళి

**గజ్వేల్,మే,04,మనసాక్షి**



గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల 15వ వార్షికోత్సవం శనివారం నాడు స్థానిక లక్ష్మణ్ గార్డెన్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భగా ముఖ్య అతిథిగా ఆచార్య వెల్దండి నిత్యానంద రావు (ఉస్మానియా యూనివర్సిటీ) మాట్లాడుతూ విద్యార్థినులకు జీవితంలో మంచి స్థాయి లో ఉండాలంటే క్రమశిక్షణ,ఓర్పు, సంయమనం,మంచి ఆలోచన విధానం ఉండాలని,మనిషిని మనిషిగా గుర్తించాలని, ధర్మంతో మెలగాలని వివరించారు. లక్ష్యం అనేది ఏర్పర్చుకున్నప్పుడే మనిషి తప్పు చేయడనే విషయం తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉమా శశి విద్యార్థినిలు కళాశాలలో గొప్ప ఉత్తీర్ణత శాతం 84 శాతం సాధించారని కళాశాల అధ్యాపకుల కృషి అమోఘంగా ఉందని అభివర్ణించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గజ్వేల్ పట్టణంలో సుమారు 170 కోట్ల రూపాయలతో నిధులతో బాలికల బాలుర ఎడ్యుకేషన్ హబ్ నీ ఏర్పాటు చేయడం జరిగిందని,కెసిఆర్ మానస పుత్రిక అయిన కేజీ టు పీజీ ఉచిత విద్య పథకం సఫలీకృతం అవుతుందని, గజ్వేల్ పట్టణంలో బాలుర బాలికల ఎడ్యుకేషన్ లో చేరి ఉన్నతమైన నాణ్యమైన కార్పొరేట్ విద్యను పొందుతున్నారని అన్నారు. అలాగే మన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎందరో తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గౌరవం ఇచ్చి,తోటి స్నేహితులతో సంబంధాలు కలిగి ఉండాలని కళాశాలలో ఉత్తీర్ణత పెంచి గౌరవాన్ని కాపాడాలని కోరారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ కే పద్మావతి నారాయణఖేడ్ మాట్లాడుతూ సమస్యలు ఎదురైనప్పుడు కృంగిపోకుండా ఆత్మస్థైర్యాన్ని పెంచుకోవాలని మన విజ్ఞానాన్ని పాజిటివ్ గానే ఉపయోగించాలని జీవిత విలువలను పాటించాలని వర్ణిస్తూ ధర్మాన్ని రక్షిస్తే ఆ ధర్మమే మనల్ని కాపాడుతుందని వివరించారు. డాక్టర్ శైలజ సిపిడిసి సభ్యులు విద్యార్థుల నిర్దేశించి చదివితే పరిమితం కాకుండా సమాజంలో ఉన్న సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. అంతేకాకుండా పుస్తకాలు అసలైన స్నేహితులని వివరించారు. పరమేశ్వర చారి,మధుసూదన్, లక్ష్మణ్,సిపిడిసి సభ్యులందరూ టాపర్స్ గా నిలిచిన కళాశాల విద్యార్థినిలకు గోల్డ్ మెడల్స్ తో గౌరవించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ముత్యాలు ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ కమిటీ మండల అధ్యక్షురాలుగా నియామకం

**మిర్యాలగూడ టౌన్, మే 04, మన సాక్షి:**




మిర్యాలగూడ మండల కాంగ్రెసు సేవాదళ్ కమిటీ అధ్యక్షురాలుగా పార్వమహేశ్వరుని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ నియమించారు. శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. దీనికి సహకరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, టౌన్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, శకుంతల, బాలు, శంకర్ నాయక్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నల్లగొండ ఎంపీ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డిని గెలుపుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

## సంకేపల్లి మాజీ సర్పంచ్ ఇందిరా లక్ష్మణ్ దంపతులు

**శంకర్‌పల్లి: మే 04: (మన సాక్షి):**



శంకర్‌పల్లి మండల పరిధిలోని సంకేపల్లి గ్రామ బిజెపి పార్టీ కి చెందిన మాజీ సర్పంచ్ ఇందిరాలక్ష్మణ్ దంపతులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్ ఆధ్వర్యంలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సతీమణి సీత వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ సర్పంచ్ దంపతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని ఎంపీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యుడు సత్యనారాయణ రెడ్డి, పీసీసీ సెక్రెటరీ ఉదయ మోహన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ప్రకాష్, జడ్పిటిసి గోవిందమ్మ గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు, మండల, మున్సిపల్ నాయకులు, మహిళా నేతలు పాల్గొన్నారు.

# నీలం మధును గెలిపించండి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి..

### గజ్వెల్ లో నీలం మధుకు మద్దతుగా ప్రచారం.. బైక్ ర్యాలీ,రోడ్ షో...

**గజ్వేల్,మే,04,మనసాక్షి**



మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విజ్ఞప్తి చేశారు. గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా జగ్గారెడ్డి,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. గజ్వెల్ పట్టణంలోని ప్రముఖ కాలనీలు,ప్రధాన రహదారి,మల్లన్న సాగర్ నిర్వాసిత కాలనీల మీదుగా దాదాపు రెండు గంటలకు పైగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యమని అన్నారు. పేదల సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ రాబోయే రోజుల్లో మరింతగా మేలు చేసే పథకాలను అమలు చేయనుందని తెలిపారు. పేదింటి బిడ్డ అయినా ఎంపీ అభ్యర్థిని నియోజకవర్గంలో అత్యధికంగా 25 వేల మెజారిటీతో గెలిపించాలని జగ్గారెడ్డి కోరారు. ఈ నియోజకవర్గ అభివృద్ధి పనులను తన వంతు బాధ్యత తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఎలక్షన్ రెడ్డి,భూం రెడ్డి,చిట్టి దేవేందర్ రెడ్డి,ఆంక్ష రెడ్డి,గాడిపల్లి భాస్కర్,ఉమేష్ యాదవ్, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీలం మధు ను గెలిపించండి



**శంకర్‌పల్లి: మే 04: (మన సాక్షి):**

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నీలం మధు ముదిరాజ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని శంకర్‌పల్లి మున్సిపాల్టీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దండు శ్రీనివాస్ గుప్త అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల పరిధిలోని గంగారం, మందాపురం గ్రామాలలో 15 మంది కార్యకర్తలతో కలిసి దండు శ్రీనివాస్ గుప్త డోర్ టు డోర్ కు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించి ఓటు వేయమని కోరారు.

అనంతరం దండు శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు ఓటు వేసి మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిద్దు గౌడ్, అభిషేక్ గౌడ్, మల్లేశం చారి, రాజు, శ్రీహరి, సంతోష్, శ్రీనివాస్, ప్రవీణ్ చారి, మహేష్ చారి, శేఖర్ చారి, విట్టల్, ప్రవీణ్ కుమార్, రాజు, గౌరీశంకర్ చారి, రాములు పాల్గొన్నారు.

# జగదీశ్వర్ గౌడ్ ఎన్నికల ప్రచారం



**శేరిలింగంపల్లి (04మే )మన సాక్షి**

హస్తం గుర్తుకు ఓటు వేసి,చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డా. రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పిలిపించారు. శనివారం చందానగర్ డివిజన్ పరిధిలోని వెంకటాద్రి నగర్ డివిజన్ ఆధ్యక్షులు అలీ,నియోజకవర్గ సీనియర్ నాయకులు సునీత ప్రభాకర్ రెడ్డి,జేరిపేటి రామచందర్ రాజు,మిరియాల రాఘవరావు,ఉరిటీ వెంకట్రావు,రఘుపతి రెడ్డి,కట్ల శేఖర్ రెడ్డి,మిరియాల ప్రీతం,మూర్తి,నితిన్ గౌడ్,పృథ్వి రాజ్ రెడ్డి,గౌస్,శరీఫుద్దీన్,కుమార్ యాదవ్,ప్రవీణ్,నందు యాదవ్,మల్లేష్,మహిళలు తన్విర్ గం,శాంత,సంగీత,కవిత,లలిత రాణి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జగదీశ్వర్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి గడపలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు కోరారు. తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని జగదీశ్వర్ గౌడ్ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు.

## పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకున్న అదనపు కలెక్టర్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,మే4,(మన సాక్షి)**



జగిత్యాల జిల్లా ధర్మపురి కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు ను జగిత్యాల అదనపు కలెక్టర్ దివాకర సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వయోవృద్ధులకు, దివ్యాంగులకు ఎన్నికల సంఘం కల్పించిన హోమ్ ఓటింగ్ శనివారం జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ దివాకర పరిశీలించారు. ధర్మపురి మండలం ఆరేపల్లి గ్రామంలో కొనసాగుతున్న హోమ్ ఓటింగ్ ను స్థానిక వృద్ధురాలు సద్వినియోగం చేసుకోగా, అదనపు కలెక్టర్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.

# రైతు వ్యతిరేకి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు



**కంగ్టి, మే 04, మన సాక్షి :-**

రైతు వ్యతిరేక బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఓడిద్దామని తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకల శ్రీహరి రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో ప్రెస్ మీట్ శనివారం జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాలు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు రైతులను మోసం చేసిందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు మంచిగా పండినప్పటికీ మద్ధతు ధరలు లేక రైతులకు, కూలీల ఆర్థిక పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండే జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ కు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి పల్లె రాంచందర్ గౌడ్, రైతు రక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీశైలం యాదవ్, రైతు రక్షణ సమితి జిల్లా కోశాధికారి పంతంగారి వెంకటేశం, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి తాటికొండ శ్రీనివాస్, నారాయణఖేడ్ కౌన్సిలర్ వివేకానంద, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాహేర్ అలీ, వెంక గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చేసే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు : ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి (04మే )మన సాక్షి**

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాసానికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఓటర్లను కోరారు. శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ, పద్మజ నగర్, రాజేంద్ర రెడ్డి నగర్, సురక్ష ఎనక్లేవ్, శుభోదయ కాలనీ, డిఫెన్స్ కాలనీ, విద్యానగర్ కాలనీలలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, కాసాని జ్ఞానేశ్వర్ సతీమణి కాసాని చంద్రకళ, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి,పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గడపలో బిఆర్ఎస్ పార్టీకి,మాజీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేసే తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరిస్తూ, మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ, కాపాడుకుంటూ వచ్చిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని, మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# ఈటెల రాజేందర్ గెలిపించాలి

**కూకట్ పల్లి మే 4 (మన సాక్షి )**



కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ లో మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపుకై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికులను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేందర్ ని గెలిపించాలని కోరారు. మల్కాజిగిరి ఎంపీగా రాజేందర్ ఎన్నికైతే అల్లాపూర్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. కావున ఈటల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సమాజ్ పార్టీకి వీరస్వామి రాజీనామా

**మంగపేట మే 4, మన సాక్షి ప్రతినిధి**

ములుగు జిల్లా మంగపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన యోంపెల్లి వీరస్వామి ములుగు అసెంబ్లీ ప్రెసిడెంట్ బహుజన సమాజ పార్టీకి రాజీనామా చేశారు. అదేవిధంగా బీఎస్పీ మండల అధ్యక్షులుగా మురళి గౌడ్, తోటమళ్ళ అబ్రహం తనతో పాటు కూడా రాజీనామా చేసినట్టు తెలిపారు. కొన్ని అనివార్యకారణాల వలన పార్టీకి రాజీనామా చేయడం జరిగింది. పార్టీలో పని చేసినన్ని రోజులు పార్టీ ఎదుగుదలకు మా వంతు కృషి చేసినందుకు సంతోషంగా ఉంది. పార్టీ కూడా మాకు తగిన స్థానం ఇచ్చి గౌరవించినదుకు ధన్యవాదములు. తెలిపారు. ఇన్ని రోజులు మాకు సహకరించిన పార్టీ పెద్దలు, మిత్రులు, సహోదరులు, కార్యకర్తలు అందరికి పేరు, పేరున కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరికలు

## దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ,మే 04 మన సాక్షి :**

దేవరకొండ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ హన్మంతు వెంకటేష్ గౌడ్, దేవరకొండ జడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో 2000 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే బాలునాయక్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నుండి వచ్చిన ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, దేవరకొండ జడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్ తో పాటు కౌన్సిలర్, మాజీ సర్పంచులకు, నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే బాలునాయక్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని అన్నివర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకు వచ్చేంత వరకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. నల్గొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి చేయి గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించి పార్లమెంటుకు పంపాలని, రాహుల్ గాందీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి వచ్చే వారిని, పాత కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ దేవరకొండ నియోజవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని పెండింగ్ ప్రాజెక్టులు అన్నింటినీ పూర్తిచేసి నియోజకవర్గం మొత్తం సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చారు. ఆగష్టు 15 లోపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతునందని, టిఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు ఎవరూ పట్టించుకోవద్దని అన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గ నుండి కాంగ్రెస్ పార్టీకి అత్యధిక అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే బాలునాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నడ్డా సభను విజయవంతం చేయాలి

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి

**నలగొండ,మే 04,మన సాక్షి:**




ఈనెల 6వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వర్షిత్ రెడ్డి కోరారు. శనివారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఆయన నల్గొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టణంలోని అవుట్డోర్ స్టేడియంలో సాయంత్రం మూడున్నర గంటలకు నడ్డా బహిరంగ సభ ఉంటుందని,బిజెపి జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారని, నల్లగొండ పార్లమెంటుకు సంబంధించిన బిజెపి కార్యకర్తలు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నల్గొండ పార్లమెంటు పరిధిలో మూడు భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు వర్షిత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి కన్మంత రెడ్డి,శ్రీదేవి రెడ్డి,పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్,కోకన్వీనర్ పిల్లి రామరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి,జిల్లా కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్, అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి,జిల్లా మీడియా కన్వీనర్ గడ్డం మహేష్,యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు వంగూరి రాఖీ,యువ మోర్చ ప్రధాన కార్యదర్శి రేబిల్లి కిరణ్,యువ మోర్చ జిల్లా కార్యదర్శి గుండ్లపల్లి శాంతి,స్వరూప్ పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల దగ్గర బీఆర్ఎస్ ప్రచారం



**మణుగూరు, మే 4, మనసాక్షి ,**

జడ్పిటిసి పోశం నరసింహారావు మాట్లాడుతూ ప్రజలకు ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఓట్లు అడుగుటకు ప్రజల దగ్గరికి వస్తున్నారు, ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను ముందుగా ఇచ్చిన హామీలు రైతుల 2లక్షల రుణమాఫీ, లక్ష 116 కల్యాణలక్ష్మితో పాటు తులంబంగారం, కౌలు రైతులకు పెట్టుబడి సహాయంతో పాటు, రైతు కూలీలకు ఆర్థిక సహాయం, రైతులకు 500 బోనస్, రైతులకు పెట్టుబడి సహాయం ఎకరానికి 15,000, ప్రతి మహిళకు 2,500, యువతకు నిరుద్యోగ భృతి, అని ఎన్నో అమలు గాని హామీలు చెప్పి, ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఈపార్లమెంటు ఎన్నికల్లో మీ ఓటుతో కాంగ్రెస్కు తగిన బుద్ధి చెప్పాలని, మళ్లీ కెసిఆర్ నాయకత్వాన్ని బలపచి మీ అమూల్యమైన ఓటును కారు గుర్తు పై వేసి అత్యధిక మెజార్టీతో ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కూనవరం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఎనిక ప్రసాద్, మాజీ ఎంపీటీసీ వల్లభనేని రమణ,మండల ప్రధాన కార్యదర్శి రామిడి రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మేకల రవి, మాజీ వార్డ్ మెంబర్ వీరపనేని చెన్నకేశవులు, మండల నాయకులు మడి వీరన్నబాబు, కంభంపాటి శ్రీను, వంక అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ బెల్ట్ షాపులపై పోలీసుల రైడ్

**గజ్వేల్,మే,04,మనసాక్షి**



గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెజగామ గ్రామంలో మండ అంజా గౌడ్,తన యొక్క కిరాణా షాపులలో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా బెల్ట్ షాపు నడుపుతున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్,గజ్వేల్ పోలీసులు కలసి రైడ్ చేసి 18 లీటర్ బీరు బాటిల్లు,విస్కీ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. గజ్వేల్ పోలీసులు కేసు నమోదు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఇండ్లలో, హెూటల్లలో,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో,కిరాణా షాపులలో, ఇతర దుకాణాలలో ఎలాంటి ప్రభుత్వ పర్మిషన్ లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడిపితే,మరియు బహిరంగ ప్రదేశంలో కానీ ఇళ్లల్లో గానీ పేకాట ఆడితే సమాచారం అందించాలని కోరారు. జూదం పేకాట ఆడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక,పిడిఎస్ రైస్,అక్రమ రవాణా చేసిన మరియు పేకాట,జూదం,గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగు తుందన్నారు.

# కుల్కచర్ల, ముజాహిద్పూర్ గ్రామాలలో బిఆర్ఎస్ ప్రచారం

**కుల్కచర్ల, మే 04,మన సాక్షి:**



పార్లమెంటరీ ఎన్నికల్లో భాగంగా కుల్కచర్ల మండల పరిధిలోని కుల్కచర్ల మండల కేంద్రం మరియు ముజాహిద్పూర్ గ్రామాలలో గడపగడపకు ముదిరాజ్ ముద్దుబిడ్డగా కాసాని జ్ఞానేశ్వర్ చేవెళ్ల ఎంపీ బి ఆర్ ఎస్ అభ్యర్థి కి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలు ప్రచారం చేయడం జరిగింది. అన్యాయానికి న్యాయానికి జరుగుతున్న జరుగుతున్న యుద్ధంలో ప్రజలు న్యాయం వైపు రావాలని కోరారు. అనంతరం ఈవీఎం నమూనాలను చూపించి కరపత్రాలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మాజీ ఎంపీటీసీ మలే కృష్ణయ్య, గ్రామ అధ్యక్షులు బృంగి శ్రీశైలం ప్రధాన కార్యదర్శి జుట్టు గళ్ళ వెంకటయ్య, టిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు సారా శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు పెంటయ్య మరియు గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజేందర్ రావుకు మద్దతుగా ఎంపీపీ ప్రచారం

**ఇల్లంతకుంట, ఏప్రిల్ 04, మన సాక్షి:**



కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా మండలంలోని రేపాక గ్రామంలో ఎంపీపీ వుట్కూరివెంకట రమణా రెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్న ప్రాంతానికి వెళ్లి చేతి గుర్తుకు ఓటు వేసి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కథ సుమలత మల్లేశం, చందు, శ్రీను, శ్రీనివాస్, కిష్టారెడ్డి, ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ని సన్మానించిన మాజీ మ్మెల్సీ బాలసాని.

**భద్రాద్రి కొత్తగూడెం, మే 4 , మన సాక్షి,**



శనివారంరోజు జనజాతర బహిరంగ సభకు కొత్తగూడెం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ని, సభా వేదికపై కలిసి, శాలువాతో సత్కరించిన మాజీ మ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ

# జగదేవపూర్ చెక్ పోస్ట్ లో నగదును సీజ్ చేసిన పోలీసులు

**గజ్వేల్,జగదేవపూర్,మే,04,మనసాక్షి**



జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్,స్టాటికల్ సర్వేలెన్సు టీమ్ సిబ్బందితో కలిసి జగదేవపూర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా కుమార్,స్టేషన్ ఘనపూర్ తన మోటార్ సైకిల్ లో 1,45,000/-రూపాయలు ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకొని వెళ్లుచుండగా సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ లో వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుంది 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. పై సీజ్ చేసిన డబ్బులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగింది. అక్కడ డబ్బులకు సంబంధించిన ఆధారాలు చూపించుకుని డబ్బులు రిలీజ్ చేసుకోవచ్చని సూచించారు.

# బాలసదనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**నిర్వహణ పట్ల సరైన శ్రద్ధ వహించని మాట్రిన్ సామ్రాజ్యం సస్పెండ్**

**బాలసదనం పర్యవేక్షకురాలుకి సోకాజ్ నోటీస్**

**హెూం నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

**నల్లగొండ,మే 04,మనసాక్షి:**





నల్గొండ జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించే బాలసదనాన్ని జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన ఆకస్మికంగా తనిఖీలు చేశారు. సదనంలోని పిల్లలతో ముఖాముఖి మాట్లాడారు. బాలసదనంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయని, ఏం చదువుతున్నారని, భోజనం ఎలా ఉందని వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలసదనం మొత్తం కలియతిరిగి నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై హెూం సూపరింటెండెంట్ జయ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటిస్ జారీ చేయాలని ఆదేశించారు. బాలసదనం నిర్వహణ పట్ల సరైన శ్రద్ధ వహించని మ్యాట్రన్ సామ్రాజ్యాన్ని అప్పటికప్పుడే సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. బాలసదనం ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వారిలో వారు కలహించుకోవడంతో పాటు ,కథనం బాగోగులను పట్టించుకోకపోవడంపై తక్షణమే వారందరినీ సంబంధిత ఏజెన్సీకి సరెండర్ చేయాలని ఆదేశించారు. 3 రోజుల్లో బాల సధనం మొత్తం పరిశుభ్రంగా ఉంచాలని, లేనట్లయితే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# రంజిత్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలి



**శంకర్‌పల్లి: మే 04: (మన సాక్షి):**

ప్రతి కాంగ్రెస్ కార్యకర్త చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలని అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. శనివారం శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో భీమ్ భరత్ మాట్లాడుతూ మండల పరిధి గ్రామాలలో, మున్సిపల్ పరిధి వార్డులలో మహిళలు ప్రతి ఇంటికి వెళ్లి ఆడపడుచులకు బొట్టు పెట్టి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయమని అడగాలని పిలుపునిచ్చారు. ఎలక్షన్ కోడ్ ఉండడంవల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలకు బ్రేక్ వచ్చిందని, ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త ఓటర్లకు తెలపాలని సూచించారు. ఎన్నికల తర్వాత ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా కాంగ్రెస్ పార్టీ తీరుస్తుందని ప్రజలకు తెలపాలని కార్యకర్తలకు భీమ్ భరత్ తెలిపారు. రెండు మూడు రోజుల్లో శంకర్‌పల్లి పట్టణానికి సీఎం రేవంత్ రెడ్డి రానున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడు సత్యనారాయణ రెడ్డి, పిసిసి సెక్రటరీ ఉదయ మోహన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జ్యోతి, మండల, మున్సిపల్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ప్రకాష్, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుస్తేనే ప్రజా సంక్షేమం

**మహేశ్వరం, మే 04, (మన సాక్షి )**



**రంజిత్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన**

**కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి**

కాంగ్రెస్ పార్టీ గెలుస్తేనే ప్రజా సంక్షేమం సాధ్యం అవుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్గూడ లో 5వ డివిజన్ ఎదుళ్ల ప్రతాప్ రెడ్డి ఏనుగు తిరుమల్ రెడ్డి వినోద్ నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి గడ్డం రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, కుంచె నాగేందర్ గౌడ్, నర్సింహా, రమేష్ నాయక్,నర్సింహా, కమలాకర్ రెడ్డి, రామ్ రెడ్డి, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు డిపాజిట్లు దక్కవు

## - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**మఠంపల్లి,మే 04,మన సాక్షి:**



లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సూర్య పేట జిల్లా మఠంపల్లి మండలంలో రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల తర్వాత 20 మంది టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని అన్నారు. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. రాబోయే లోకసభ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకు బిజెపి పార్టీలకు డిపాజిట్లు కూడా రావని అన్నారు. బిజెపి పార్టీ మతాల పేర్లతో రాజకియం చేస్తున్నదని విమర్శించారు. బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు అవుతాయి అని స్పష్టం చేశారు . ఎలక్షన్లు అయిపోయిన తర్వాత టిఆర్ఎస్ పార్టీ కనుమరుగవటం ఖాయమని అన్నారు. ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ఇల్లులేని పేదలకు బిల్లు మంజూరు చేయించి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు ఈ లోకసభ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డిని భారత దేశంలోనే అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా ప్రత్యేక కార్యకర్త కష్టపడి పనిచేసి గెలిపించాలని కోరారు. అదేవిధంగా మాజీ మంత్రి జానారెడ్డి, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని, నేను రాష్ట్ర మంత్రి గా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, మఠంపల్లి మండల పరిషత్ కార్యాలయం నేను రాష్ట్ర మంత్రి గా ఉన్నప్పుడు నిర్మాణం జరిగిందని, నా కొడుకు రఘువీర్ రెడ్డిని మీరందరూ ఆశీర్వాదించాలని జానారెడ్డి కోరారు. శంకర్ నాయక్ లంబాడీ బాషలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పుట్టిన దగ్గర నుంచి మన లంబాడీలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారు. అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంజీ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివారెడ్డి, మఠంపల్లి ఎంపీపీ మూడవతు పార్వతి కొండ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదురి కిషోర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి అరుణ సైదులు,ధరవతు నవీన్ నాయక్, మండల పిఎసిఎస్ చైర్మన్ రామచంద్రయ్య, పిఎసిఎస్ వైఎస్ చైర్మన్ బానోతు బాబు నాయక్, డిసిసి ఉపాధ్యక్షుడు బాబు, మాలోతు సక్రు నాయక్, భాస్కర్ నాయక్, చిలక గురవయ్య, పిచ్చి రెడ్డి, భీముడు, మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి గెలుపు కోసం ఎన్నికల ప్రచారం



**రామసముద్రం మే 04,మనసాక్షి:**

మండల కేంద్రంలోని పెద్ద కురప్పల్లె గ్రామ పంచాయతీలోని తిరుమలరెడ్డి పల్లె గ్రామంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి పార్టీని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయడమే ద్యేయంగా విస్తృత ప్రచారం చేశారు.నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా ఎంపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి లను ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేశారు, అదేవిదంగా టిడిపి పార్టీ ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ టిడిపి పార్టీని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి ముఖ్య మంత్రిని చేయాలని ప్రతిఒక్కరిని కోరారు, అలాగే ప్రజలనుంచి టిడిపికి పార్టీకి విశేషస్పందన వస్తుందని టిడిపి పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ మరియు టిడిపి యువ నాయకులు ఆర్ వి శ్రీనివాస్ గౌడ్ మరియు పెద్ద కురపల్లె గ్రామ పంచాయతీ టిడిపి నాయకులు అన్నారు, టిడిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బడుగు బలహీన బిసి, మైనార్టీ వర్గాలకు మొండి చేయిచూపిందని తెలుపుతూ అందరికి న్యాయం జరగాలంటే టిడిపి పార్టీతోనే జరుగుతుందని వారు తెలియజేసారు.ఈకార్యక్రమములో పాల్గొన్నా టిడిపిపార్టీ మండలఅధ్యక్షులు విజయ్ గౌడ్, ఆర్ వి శ్రీనివాస్ గౌడ్, చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరమణ రెడ్డి, ఎంపిటీసీ హరినాథ్ రెడ్డి, ఆన్సర్ బాషా, మాజీ సర్పంచ్ రెడ్డిశేఖర్, దిగఊ రు శంకర్ రెడ్డి,డిష్ కృష్ణప్ప, నారప్ప, రామకృష్ణ,వడ్డెర మంజునాథ్ మట్లవారిపల్లెవేణు, కిట్ట,రెడ్డి,వెంకటరమణ, జగదీష్ సుబ్రహ్మణ్యం,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ ఎన్నికల ప్రచారం



**రామసముద్రం,మే 04,మనసాక్షి:**

రామసముద్రం మండలంలోని ఊలపాడు గ్రామంలో నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ కు బానాసంచాలు, పూల మాలలు, బళ్లారి డ్రమ్స్ వాయిద్యాలతో ఊలపాడు వైసీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు, ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ ప్రతి గడప గడపకు వెళ్లి రెండు చేతులు జోడించి అవ్వ, తాత, అన్న, అక్క చెల్లమ్మ అంటూ మీ ఇంటి లో ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే అభ్యర్థి గా నన్ను ఎంపి అభ్యర్థిగా పోటీచేస్తున్న మిథున్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓట్లు ను వేసి గెలిపించాలని ఆయన వేడుకొన్నారు. మీ ఇంటికి సంక్షేమ పథకాలు అందాలంటే మనకు జగనన్న ముఖ్య మంత్రి కావాలన్నారు, ఈకార్యక్రమములో పాల్గొన్నా నాయకులు ఎంపిటీసీ కుసుమ కుమారి, జడ్పీటీసీ రామచంద్రారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు కేశవ రెడ్డి, కొండూరు కృష్ణా రెడ్డి వైస్ ఎంపిపి రమణారెడ్డి, జయరామిరెడ్డి,నందరెడ్డి కిచ్చిలి మోహన్ రెడ్డి,దొడ్డిపల్లె ఆనంద,అంజిరెడ్డి, ఎంపిటీసీ, మస్తాన్, గెవన్న,తిమ్మారెడ్డి, కిచ్చిలి వినయ్ రెడ్డి, వెంకటేష్, దనంజయ రెడ్డి,సుబ్రహ్మణ్యం రాజు, బుడ్డారెడ్డి, సుధాకర్ రెడ్డి రెడ్డివీరే గౌడు, రమేష్ రెడ్డి,నారాయణ స్వామి,మెకానిక్ వెంకటేష్, బాస్కర్, శివ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాసరి నారాయణ రావు జాతీయ పురస్కారం అందుకున్న పిచ్చయ్య



**మఠంపల్లి,మే 04,మన సాక్షి:**

సూర్యాపేట జిల్లా కోదాడలో గీతాంజలి కళామండలి తెనాలి ఫౌండర్ చైర్మన్ ఏర్పుల తిరుప్ అధ్యక్షతన ప్రముఖ సినీ దర్శకుడు నటుడు రచయిత నిర్మాత డాక్టర్ దాసరి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని అవార్డు ఫంక్షన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. అందులో భాగంగా సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన జాతీయ కళాకారుడు నటుడు డాక్టర్ గుంటి పిచ్చయ్య కళారంగానికి సామాజిక సాహిత్య రంగాలకు విశిష్ట సేవలందిస్తునందుకు ప్రముఖులు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించినారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు గంధం యాదగిరి,గుండెల సూర్యనారాయణ,గుండెపంగు రమేష్, చిమ శ్రీనివాస్, మచ్చా ఉపేందర్, కళాకారులు సామాజిక కార్యకర్తలు సాహితి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే సంక్షేమం

**మదనపల్లి,మే 4, మన సాక్షి:**



సంక్షేమ పథకాలు అందాలంటే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్ళీ జగనన్నను సీఎంగా చేసుకోవాలసిన అవసరం ఉందని అంగళ్ళు గ్రామ సర్పంచ్ పోరెడ్డి విశ్వా రెడ్డి, మహిళా నాయకురాలు రెడ్డి కుమారి అన్నారు. శని వారం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి కరపత్రాన్ని అందించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో జగన్ ను ఎదుర్కునేందుకు ఎంతమంతి కుట్రలు పన్నినా ఓటు అనే ఆయుదంతో భగ్నం చేసేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**పెన్ పహాడ్,మే 04,మన సాక్షి:**

మండల పరిధిలోని భక్తాలాపురం గ్రామం నుండి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బిజెపి, పార్టీ ల నుండి భారీగా నల్లపు రామ్మూర్తి ,శేషు లక్ష్మి అధ్యక్షతన సూర్యాపేటకు తరలివెల్లి కాంగ్రెస్ పార్టీలో చేరినారు. సూర్యాపేట లో రెడ్ హౌస్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి నియోజకవర్గ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి , సర్వోత్తమ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి మూడు రంగుల కండవాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీ ప్రవేశపెడుతున్న పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరుతున్నారని, కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి చేరుతున్నారని పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తూముల భుజంగరావు ,తూముల సురేష్ రావును మాజీ మంత్రి అభినందించినారు. చేరిన వారిలో నల్లపు రామ్మూర్తి శేషు లక్ష్మి ,మచ్చ పుల్లయ్య, మచ్చ భద్రయ్య, చిత్తలూరి వెంకన్న, నెమ్మది జానకి రాములు, నల్లపు పాండయ్య, గంధం వెంకన్న, చిట్యాల సైదులు ,దూదిపాల మల్లయ్య, గౌని సైదులు, నాగవల్లి మధు, చేరాల బ్రహ్మయ్య, చేరాల భాస్కర్ ,నెమ్మది హుస్సేన్, లక్కీ బాలయ్య, రాజుల మల్లయ్య, పెద్ద లింగయ్య, బంటు వెంకటేశ్వర్లు, ఎస్ కె ఆలీ సాబ్, ఎస్ కే రాజు, వీరితో పాటు 250 మంది. బి ఆర్ఎస్ బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరినారు కార్యక్రమములు నాయకులు మాజీ జెడ్పిటిసి పిన్నమనేని కోటేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్తి కేశవులు, నారాయణ ప్రవీణ్ రెడ్డి, మామిడి వెంకన్న, గజ్జల సైదిరెడ్డి, సముద్రాల రాంబాబు, ఎర్రం శెట్టి వెంకటేశ్వర్లు, దొంగరి సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా ప్రకటనలపై ప్రత్యేక నిఘా

- జిల్లా ఎస్పీ చందనా దీప్తి



**నల్లగొండ,మే 04,మన సాక్షి:**

పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియావళిని పకడ్బందీగా అమలు చేయడంలో భాగంగా సోషల్ మీడియాలో పెట్టే వివిధ పోస్ట్ ల పైన నిరంతరం సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా పర్యవేక్షిస్తూన్నమని జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు.ఎవరైన సామాజిక మాధ్యమాల్లో వాట్స్ అప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రం, యూ ట్యూబ్,మొదలగు వాటిని వేదికగా చేసుకుని సంబంధిత రాజకీయ పార్టీలపై,వ్యక్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు,విద్వేష పూరితమైన పోస్ట్ లు,ద్వేష పూరిత ప్రసంగాలు,మత, కులాల పరంగా రెచ్చ గొట్టే పోస్ట్ లు,అసత్య ప్రచారాలు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో తప్పుడు పోస్టులను పెడితే తగిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో బాగంగా పై నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రకారం సెక్షన్స్ 188, 505(2) ఆఫ్ ఐపిసి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 123 మరియ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ 2000 సంబంధిత సెక్షన్ల ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని అన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వాహనే లక్ష్యం

**రామసముద్రం,మే 04,మన సాక్షి:**



ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్షమని ఎస్సై చంద్రశేఖర్ పేర్కొన్నారు, శనివారం మండల కేంద్రంలోని ఎస్సై చంద్రశేఖర్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో పోలీస్ లు ఫ్లాగ్ మార్చు నిర్వహింస్తూ ఎన్నికల్లో ప్రజలు ఎటువంటి భయందోళనకు గురి చెంద కుండా ప్రశాంత వాతావరణంలో భయందోళనకు గురికాకుండ తమఓటు హక్కును వినియోగించు కునే విధంగా ఫ్లాగ్ మార్చు నిర్వహించారు.ఈ కార్యక్రమములో ఎస్సై చంద్రశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గడప గడపకు బిఆర్ఎస్ ప్రచారం

**పెన్ పహాడ్,మే 04,మన సాక్షి:**



మండల పరిధిలోని లింగాల గ్రామంలో మే 13 వ తారీకున పార్లమెంటు ఎన్నికల్లో కంచర్ల కృష్ణారెడ్డి గెలుపే లక్ష్యంగా పెన్ పహాడ్ మండల పరిధిలోని లింగాల గ్రామం లో గడప గడప ప్రచారంలో భాగంగా మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ప్రచారం లో పాల్గొన్న సూర్యాపేట నియోజకవర్గం పార్లమెంట్ ఎన్నికల సమన్వయ కర్త ఇస్లావత్ రామచంద్ర నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కొరకై ప్రతి ఒక్క కార్యకర్త కంకణబద్ధులై పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్ ,దాచేపల్లి సుధాకర్, నల్లపు శ్రీను, సీనియర్ నాయకులు రణపంగ సైదులు ,పొదిల నాగార్జున, ఎగ్గడి మురళి మనోహర్,దాసరి శ్రీనివాస్,రణపంగ నర్సయ్య,గార్లపాటి సుధాకర్ రెడ్డి,లొడంగి రవి,నల్లపు సైదులు,రణపంగ సైదులు మామిడి సతీష్,ఒగ్గు గోపి,గంగారపు శ్రీను,సోషల్ మీడియా రవి యాదవ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రఘువీర్ రెడ్డికి లక్ష మెజారిటీనే లక్ష్యం

**కొండమల్లేపల్లి, మే 04, మన సాక్షి:**



కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల మరియు రామునిగుండ్ల తండా నుండి 40 కుటుంబాలు కొండమల్లేపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి మరియు కోల్ ముంతల్ పహాడ్ ఎంపిటిసి రామావత్ రాణి రాజు నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమని రేవంత్ రెడ్డి సారథ్యంలోనే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని, దేవరకొండ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని లక్ష మెజారిటీ ఓట్లు లక్ష్యం పెట్టుకొని పని చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో ఆర్డినేటర్ యం .ఏ సిరాజ్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, పసునూరి యుగంధర్ రెడ్డి, ఎంపిటిసి రాణి రాజు నాయక్, గంధం సురేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడవత్ మంగ్య నాయక్, మాజీ ఎంపీటీసీ లాలు నాయక్, ఇస్లావత్ సురేష్, అంజి, వస్రం, శక్రు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



**కొండ మల్లేపల్లి, మే 04, మన సాక్షి:**

కొండ మల్లేపల్లి పట్టణంలోని సాయి సిద్దార్థ పాఠశాలలో పదవ తరగతిలో 10 జిపిఏ పాయింట్లు సాధించిన విద్యార్థులను దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందు ముందు మరిన్ని విజయాలు సాధించాలి అని, విద్యార్థులందరూ భవిష్యత్తులో బాగా కష్టపడి చదివి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, సైంటిస్టులుగా తయారై భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆశించారు. ఈ కార్యక్రమంలో కొండ మల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి, సిరాజ్ ఖాన్, పసునూరి యుగేందర్ రెడ్డి, ఎంపీటీసీ రాజు నాయక్, కిన్నెర హరికృష్ణ, పాఠశాల యాజమాన్యం సిహెచ్. ప్రభాకర్ రెడ్డి, ఎన్ శ్రీనివాస్ రెడ్డి, ఏ. రాజశేఖర్, వి. శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజు, ప్రసాద్, కిరణ్ పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.